



# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 03-03-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 147 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## సమస్యలు పరిష్కరించకుంటే నన్ను నిలదీయండి

### ప్రగతిభారత్ ఫౌండేషన్ ద్వారా సామిజిక భవనం నిర్మాణానికి 20 లక్షలు ఇస్తానని హామీ

### తప్పుడు హామీలు ఇవ్వడం వైకాపా నైజం కాదు

### 94, 95, 96, 97 వార్డులలో రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి పర్యటన

పెందుర్తి (గ్రేటర్ విశాఖ) : కేవలం పరిష్కరించగల సమస్యలపై మాత్రమే హామీలు ఇస్తున్నానని పరిష్కరించలేని సమస్యలపై తప్పుడు హామీలు ఇవ్వడం జగన్మోహన్ రెడ్డి సారద్యంలోని వైకాపా పార్టీ నైజం కాదని వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సబ్యులు విసయసాయి రెడ్డి అన్నారు. సమస్యల పరిష్కారానికి సంబందించిన ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే నన్ను నిలదీయవచ్చని అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బాగంగా పెందుర్తి నియోజక వర్గం పరిధిలోని 94. 95,96, 97 వార్డులలో మంత్రులు, ఇతర ఎమ్మెల్యేలు తో కలిసి మంగళవారం పర్యటించి అక్కడి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా 97 వార్డులోని అంబేదర్కర్ నగర్ కాలనీలో లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఎళ్ళ తరబడి అపరిష్కృతంగా ఉన్న మంచినీటి సరఫరా సమస్యను ఎన్నికల అనంరతం పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కొండవాలు మరియు మురికివాడలలో సుమారు 20 వేల మంది జీవిస్తున్నారని ఎళ్ళ తరబడి మంచినీటి సమస్య ఎదుర్కోంటున్నారని అక్కడి నాయకులు, స్థానిక ఎమ్మెల్యే అదిప్ రాజు విజయసాయి రెడ్డి దృష్టికీ విసుకువచ్చారు. సమీప కొండపై వాటర్ ట్యాంకు నిర్మాణం చేపట్టినప్పటికీ అది అర్ధాంతరంగా ఆగిపోయిందని దానిని పూర్తి చేయడానికి కనీసం 1.10 కోట్ల నిధులు మంజూరు చేయాల్సిన అవసంరం ఉందని అక్కడి వారు తెలిపారు. దీనిపై స్పందించిన విజయసాయి రెడ్డి, ఎన్నికల కోడ్ కారణంగా ప్రస్థుతం నిధులు కేటాయించడం సాద్యం కాదని ఎన్నికలు అనంతరం అసంపూర్తిగా ఉన్న వాటర్ ట్యాంకు నిర్మాణం మరియు నీటి సరఫరా పనులు చేపడతామని హామీ ఇచ్చారు. అంబేద్కర్ నగర్లో 250 కుటుంబాలు, ఎకలవ్య కోలనీలో 150 కుటుంబాలు, హుద్ హుద్ హౌసింగ్ సముదాయంలో 200 కుటుంబాలు నివసిస్తున్నాయని వీరు సమావేశాలు, ఫంక్షన్లు నిర్వహించుకోడానికి





తరువాయి 2లో..

### హరిత క్షేత్ర ఓడరేవులు

## అభివృద్ధి చేస్తున్నాం

### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సదస్సును ప్రారంభించిన ప్రధాని మోదీ

### 2030 నాటికి కనీసం 10 శాతం దిగుబడులు రాష్ట్రం నుంచి జరగాలనేదే లక్ష్యం

### విశాఖలో మారిటైమ్ ఇండియా-2021 సదస్సులో సీఎం





ఢిల్లీ: మారిటైమ్ ఇండియా-2021 సదస్సును ప్రధాని నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం ప్రారంభించారు. అనంతరం మారిటైమ్ ఇండియా విజన్-2030 ఈ-బుక్‌ను ప్రధాని ఆవిష్కరించారు. ప్రారం భోత్సవ సమావేశంలో వర్చువల్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి, గుజరాత్ సీఎం విజయ్ రూపాని, ఫిక్కీ ప్రతినిధులు, వివిధ దేశాల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. రష్యా, అమెరికా, డెన్మార్క్, అఫ్గానిస్తాన్, ఇరాన్, ఖతార్ తదితర దేశాలు ఈ సదస్సులో పాల్గొంటున్నాయి. నేటి నుంచి 4వ తేదీ వరకు మారిటైమ్ ఇండియా సదస్సు జరగనుంది.

కాగా, సదస్సులో పాల్గొనేందుకు మంచి స్పందన కనిపిస్తోందని ఇప్పటి వరకు రూ.1.70 లక్షల రిజిస్ట్రేషన్లు నమోదైనట్టు కేంద్ర ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది.పోర్టులు, షిప్పింగ్, జల మార్గాల శాఖ రూ.3.39 లక్షల కోట్ల పెట్టు బడులకు సంబంధించి అవగాహన ఒప్పందా లను (ఎంవోయూలు) రూపొందించే పనిలో ఉందని కేంద్రం

తరువాయి 2లో..

### కోవిడ్ వ్యాక్సిన్ తీసుకున్న

## గవర్నర్ దంపతులు



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ దంపతులు కోవిడ్ వ్యాక్సిన్ తీసుకున్నారు. మంగళవారం నగరంలోని కొత్త ప్రభుత్వాసుపత్రిలో గవర్నర్ దంపతులు కోవాగ్జిన్? టీకా వేయించుకున్నారు. అనంతరం బిశ్వభూషణ్ హరిచందన్ మాట్లాడుతూ, కోవిడ్-19ను ఎదుర్కోవడంలో వైద్య సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు. రాత్రింబవళ్లు టీకా కనుగొనేం దుకు కృషి చేసిన శాస్తవేత్తలను ఆయన ప్రశంసించారు. అర్హులైన వారంతా టీకాలు వేయించుకునేందుకు ముందుకు రావాలన్నారు. వ్యాక్సిన్ వేయించుకోవడం ద్వారా ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని గవర్నర్ పేర్కొన్నారు.

## పారిశ్రామిక అభివృద్ధికి ఏపీకే అవకాశాలు ఎక్కువ

### పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి

తాడేపల్లి: 2023 డిసెంబర్ నాటికి రామా యంపాడు పోర్టు అందుబాటులోకి వస్తుందని పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం జరిగిన మారిటైమ్ ఇండియా-2021 సదస్సు నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.. తూర్పు తీర ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధికి ఏపీకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. 2030 నాటికి ఎగుమతుల్లో రాష్ట్ర వాటాను10 శాతానికి పెంచటం లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోందని వెల్లడించారు. తూర్పు తీరంలో రాష్ట్రానికి సుదీర్ఘ తీరం ఉండటంతో పారిశ్రామిక అభివృద్ధికి అదనపు అవకాశాలు కల్పిస్తుందన్నారు.

గుజరాత్, మహారాష్ట్రల్లో ఉన్న తీర ప్రాంతం పారిశ్రామిక అభివృద్ధి విస్తరణకు అవకాశం తక్కువని వివరించారు. కేంద్రం కొత్తగా మారిటైమ్ పాలసీ-2030ను తీసుకుని వచ్చిందని, మారిటైమ్ నావిగేషన్, మానిటరింగ్ యాప్‌ను



కేంద్రం ఆవిష్కరించిందని పేర్కొన్నారు. రామాయపట్నం, భావనపాడు, మచిలీపట్నం పోర్టుల ద్వారా అదనంగా 100 మిలియన్ టన్నుల కార్గో రావాణ సామర్థ్యం పెంచనున్నామని ఆయన తెలిపారు. పోర్టు ఆధారిత పారిశ్రామిక నగరాలు, పరిశ్రమలు పెరగనున్నాయని, లైట్ హౌసుల చుట్టూ పర్యాటక అభివృద్ధి చేయాలని ప్రధాని సూచించారని మంత్రి మేకపాటి వివరించారు.

## విశాఖకు తరలిస్తున్న నకిలీ కరెన్సీ పట్టివేత

కోరాపుట్: ఒడిశాలో నకిలీ నోట్లు చలామణి చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. రూ.7.90 కోట్ల విలువైన నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. కొరాపుట్ జిల్లా పాటాంగి పరిధిలోని సుంకీ అవుట్ పోస్టు వద్ద ఈ నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో నలుగురిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వాహనాల తనిఖీ సమయంలో వీటిని గుర్తించామని కోరాపుట్ ఎస్పీ గుంటుపల్లి వరుణ్ తెలిపారు. నకిలీ నోట్లు తరలిస్తున్న కారుకు ఛత్తీస్‌గఢ్ రిజిస్ట్రేషన్ నంబర్ ఉందన్నారు. రూ.500 నోట్లను పెద్ద సంచుల్లో తరలిస్తున్నారని తెలిపారు.

రాయ్‌పూర్ నుంచి విశాఖపట్నంలోని వ్యక్తికి నకిలీ నోట్లు అందించేందుకు నిందితులు వెళ్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని ఎస్పీ తెలిపారు.




## ఆస్పత్రుల నిర్వహణ తేలిగ్గా తీసుకోవద్దు

### ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ప్రజారోగ్య రంగంలో నాడు-నేడు కార్యక్రమం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఏరియా ఆస్పత్రులు, వైద్య కళాశాలల్లో అభివృద్ధి కార్యక్రమాలు, కొత్త వాటి నిర్మాణాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ... వైద్యం, విద్యా రంగాల్లో నాడు-నేడు కార్యక్రమాలను ఈ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. నాడు - నేడు పనులకు సంబంధించి నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యంలోగా పనులు పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ సేకరణలోకాని, ఇతరత్రా ఏ విషయంలోనైనా సమస్యలు వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

అప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుందామని తెలిపారు. అలాగే ప్రస్తుతం ఉన్న ఆస్పత్రులు, కొత్తగా నిర్మాణం అవుతున్న ఆస్పత్రులు, బోధనాసుపత్రుల్లో నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు, నిర్వహణ, శుభ్రత విషయంలో పాటిస్తున్న ప్రమాణాలన్నీ కూడా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉండాలని పేర్కొన్నారు. ఆ తరహా నాణ్యమైన సేవలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందేలా కచ్చితంగా ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. దీనికోసం ఎస్‌ఓపీలను తయారుచేసి, వాటిని అమలు చేయాలన్నారు.

ఉత్తమ వైద్యం, ఉత్తమ నిర్వహణ, ఉత్తమ ప్రమాణాలు పాటించడమే లక్ష్యం

మనం ఆస్పత్రులకు వెళ్లేటప్పుడు ఎలాంటి సదుపాయాలు, సౌకర్యాలు కోరుకుంటామో అవన్నీకూడా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేదవాడికి లభ్యం కావాలన్నారు. బెడ్‌షీట్ల దగ్గరనుంచి, శానిటేషన్ సహా అన్ని అంశాల్లోనూ ఉత్తమ ప్రమాణాలు పాటించాలన్నారు.పేషెంట్‌కు ఇచ్చిన గది, పడక దీంతోపాటు ఆస్పత్రి వాతావరణం, అలాగే రోగులకు అందిస్తున్న భోజనం ఈ మూడు అంశాల్లో మార్పులు కచ్చితంగా కనిపించాలని తెలిపారు. ఎక్కడా కూడా అపరిశుభ్రత అన్నది కనిపించకూడదన్నారు. ఈమేరకు తీసుకోవాల్సిన చర్యలు, అమలు చేయాల్సిన

తరువాయి 2లో..

# మానవ చర్యల వల్ల నానాటికీ కనుమరుగవుతున్న వన్య ప్రాణులు




విశాఖపట్నం : మానవ చర్యల వల్ల నానాటికీ కనుమరుగవుతున్న వన్య ప్రాణులను కాపాడుకోవడానికి "ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం- మార్చి 3" మనకి ఒక అద్భుతమైన అవకాశం, దీని ద్వారా వన్యప్రాణుల రక్షణ ఆవస్యకతను, పర్యావరణ సమతుల్యతల వల్ల కలిగే లాభాలను ప్రపంచ ప్రజానీకం దృష్టికి తీసుకువచ్చి తద్వారా మానవుల స్వార్థం కోసం బలవుతున్న వన్యప్రాణులను కాపాడుకోవాలనే సందేశం ఈ "ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం" ఇస్తుంది. ఈ అంశాలను దృష్టిలోనికి తీసుకొని గ్రీన్ క్లైమేట్ టీమ్, విశాఖ జూ లవర్స్ సంస్థలు "అడవులను రక్షించుకుందాం - వన్యప్రాణులను కాపాడుకుందాం" అనే నినాదంతో ఎ.ఎస్. రాజా మహిళా జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ జి. నారాయణరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భూ ఉపరితలం వేడెక్కిపోతున్న తరుణంలో సమస్త జీవరాశికీ భూగోళంపై జీవించడం చాలా కష్టంగా మారింది. ఇప్పటికే రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ మేడల మీదా, బాల్కనీలలోనూ మట్టిపాత్రలతో పక్షులకు నీరు అందుబాటులో ఉంచాలని కోరుతున్నాం. ఇళ్లలో మనం తినగా మిగిలిన ఆహార పదార్థాలనూ, పండ్లనూ ఒక పళ్లెంలో ఉంచి పక్షులకూ, ఇతర జీవులకూ అందుబాటులో ఉంచండి. మీరు అరటిపండ్లు కర్బూజ పండ్లు తిన్నాక వాటి తొక్కలను పశువులకూ, పక్షులకూ అందుబాటులో ఉంచాలని కోరుతున్నాం.

ఆంధ్రాయూనివర్సిటీ జువాలజీ ప్రొఫెసర్ సి. మంజులత మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతకు వన్యప్రాణులు చాలా కీలకం. అలాగే ఆర్థిక, శాస్త్రీయ, సాంఘిక మానవ మనుగడకు వన్యప్రాణుల ఉనికి అత్యవసరం. దీనిని దృష్టిలోకి తీసుకుని ఐక్యరాజ్య సమితి ప్రతి ఏటా ప్రపంచ వ్యాప్తంగా వన్యప్రాణుల దినోత్సవాలను జరుపుకోవాలని ప్రతిపాదించింది. ఈ రోజున అన్ని జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, పర్యావరణ పరిరక్షణ సంఘాలు, స్థానిక సంఘాలు, పౌరులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరింది. స్థానిక సంఘాలు వనాలను, వన్య ప్రాణులను కాపాడడంలో కీలకంగా వ్యవహరించడానికి "వన్యప్రాణుల దినోత్సవం" ఉపయోగపడుతుందని ఐక్యరాజ్య సమితి తెలిపిందని అన్నారు.

2021 సంవత్సరానికి వన్యప్రాణుల దినోత్సవం ఇతివృత్తం "అడవుల పరిరక్షణ ద్వారా జీవనోపాధి - భూమిపై ప్రజల సుస్థిరమైన జీవనానికి పునాది" ఈ నినాదం ద్వారా భవిష్యత్తు తరాల కోసం వన్య ప్రాణులనూ, ఇతర జీవావరణాన్నీ, ప్రకృతి వనరులనూ కాపాడుకోవాలని పిలుపునిస్తున్నారు. మనం భూమి పైన నివసించాలంటే పర్యావరణ సమతుల్యత, వన్యప్రాణుల సంరక్షణ చేయవలసిందే."కన్వెన్షన్ ఆన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్ ఎండేంజర్డ్ స్పీసెస్ ఆఫ్ వైల్డ్ ఫానా అండ్ ఫ్లోరా" (సిఐటిఇఎస్), "ఐక్య రాజ్య సమితి" సంయుక్తంగా ప్రపంచ వన్య ప్రాణుల దినోత్సవాన్ని జరుపుతున్నాయి. 20 డిసెంబర్ 2013న 68వ "ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ" (యుఎన్‌జిఎ) మార్చ్ 3 వన్య ప్రాణుల సంరక్షణ దినంగా నిర్వహించాలని ప్రకటించింది. అప్పటి నుండి ప్రతి ఏటా ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాం.

గ్రీన్ క్లైమేట్ టీమ్ సెక్రెటరీ జె.వి. రత్నం మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిస్థితి పరిశీలిస్తే ప్రతి సంవత్సరం 170 లక్షల హెక్టార్ల విస్తీర్ణపు అడవిని కోల్పోతున్నాం. ఇలా కొనసాగితే రాబోయే ముప్పై సంవత్సరాలలో భూమండలంలో అడవులన్నీ కోల్పోతాం. ఇప్పటికే ప్రపంచంలో 110 దేశాలలో 50 శాతం కంటే ఎక్కువ వన్య ప్రాణుల ఆవాసాలు నాశనమయ్యాయి. ఆసియాలో 64 శాతం, బంగ్లాదేశ్‌లో 94 శాతం, హాంగ్‌కాంగ్‌లో 95 శాతం, శ్రీలంకలో 85 శాతం, మన దేశంలో 80 శాతం చొప్పున జీవులు నివశించే ప్రాంతాలు కోల్పోతున్నాం. అందుకే ప్రతి ఒక్కరూ ఆలోచించవలసిన పరిస్థితి నెలకొంది. 2000 సంవత్సరంలో జరిగిన ఒక పరిశీలనలో తేలిన అంశం ఏమిటంటే మన దేశంలో 210 జంతు జాతులు ప్రమాదకర స్థితిలో ఉన్నాయి. దీంట్లో 86 జాతులు క్షీరదాలు. 70 జాతుల పక్షులు, 25 జాతులు సరిసృపాలు, 3 జాతులు ఉభయచరాలు, 3 జాతుల చేపలు, 2 జాతుల మొలస్కాలు, 21 జాతుల అకసేరు కాలు ఉన్నాయి. ఇవే కాక 244 జాతుల మొక్కలు ప్రమాద స్థితిలో ఉన్నాయి. బెంగాల్ ఫాక్స్, ఆసియాటిక్ చీటా, ఆసియాటిక్ లైన్, భారతదేశపు ఏనుగు, భారతదేశపు రైనోసెరాస్, మార్బుల్ కేట్ ఇవన్ని ఆసియాలో అరుదైన జాతులు. ఇవన్నీ ప్రస్తుతం ప్రమాదపుటంచుల్లో ఉన్నాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

అందుకే మనం స్పందించాలని అన్నారు.

నేటి యువతరాన్ని పర్యావరణం, జీవవైవిధ్యంపై చైతన్యపరచి మా తరానికీ, భవిష్యత్తరాలకు, సమస్త జీవరాశి జీవించడానికి అనువైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నాం. రండి ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలలో పాల్గొనండి. స్వచ్ఛందంగా పని చేయడానికి అవసరమైన చేయూత ఇవ్వండి. మన భూగోళాన్ని జీవరాశితో కళకళలాడుతూ వుండేందుకు కృషి చేద్దాం.

ఈ కార్యక్రమంలో ఎ.ఎస్.రాజా మహిళా జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ ఊర్మిళ, జి.వి.ఎమ్.సి. స్కూల్స్ సూపర్‌వైజర్ నరసింహారావు, రిటైర్డ్ టీచర్ పంతుల లలిత తదితురులు పాల్గొని మాట్లాడారు.

# జయరాజ్‌కు గీతం పిహెచ్‌డి అవార్డు



సాగర్‌నగర్ : మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో మల్టీవాల్ కార్బన్ నానోట్యూబ్‌ల సామర్థ్యం పెంపుపై జరిపిన పరిశోధనలకు గాను ఎ.జయరాజ్‌కు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పిహెచ్‌డి అవార్డును ప్రకటించింది.

గీతం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ ఎ.శ్రీనివాస్ పర్యవేక్షణలో తాను జరిపిన పరిశోధన ద్వారా వెల్లడైన ఫలితాలు నౌకాయన రంగంలోను, ఐసి ఇంజన్‌ల సామర్యాన్ని పెంచడంలోను ఎంతో ఉపయోగ పడగలవని డాక్టర్ జయరాజ్ వెల్లడించారు.

"మెకానికల్, ట్రై బయోలాజికల్, థర్మల్ ప్రాపర్టీస్ ఆఫ్ అల్యూమినియం- మల్టీ వాల్డ్ కార్బన్ నానో ట్యూబ్ మెటల్ కాంపోజిట్స్" పేరిట జరిపిన తన పరిశోధనల ఫలితాలు ఇప్పటికే పలు అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితం అయ్యాయని ఆయన తెలిపారు.



*విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా బి ఫారములను అందుకున్న వార్డు కార్పొరేటర్ అభ్యర్థులు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు , నియోజకవర్గ ఇన్చార్జ్ విజయబాబు పాల్గొన్నారు.*

# కిక్ బాక్సింగ్ విజేతలకు అభినందనలు




గాజువాక: 9వ రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో విజేతలకు కిక్ భాక్సింగ్ రాష్ట్ర అధ్యక్షులు కరణంరెడ్డి. నర్సింగరావు మంగళవారం పతకాలు, సర్టిఫికేట్లు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్ పవర్ కిక్ అండ్ కరాటే అషోసియేషన్ కార్యదర్శి సీనియర్ కోచ్ శరత్ ఆద్వర్యంలో 9వ రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు జరిగాయని అందులో క్రీడాకారులు 2 బంగారు, 2 సిల్వర్ , 7 రజిత పతకాలను సాధించడం అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో అమరావతి కోలనీ కమిటీ పెద్దలు సీనియర్ ప్లీడర్ అచ్యుతరావు,కృష్ణారావు , రమేష్,హరీష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# హస్తం గుర్తుకు ఓటువెయ్యండి అభివృద్ధి కి చోటు ఇవ్వండి



ములగాడ: 40వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి దేవు పల్లి సుశీల పారిశ్రామిక ప్రాంతంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా 40వ వార్డు రాజీవ్ మార్గ్ కొండవాలు ప్రాంతాల్లో పర్యటించారు. గడపగడపకు వెళ్లి కరపత్రాలను పంచిపెట్టారు. ప్రచారంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్ధించారు. కొండవాలు ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్ నిర్మాణం,పూర్తి స్థాయిలో తాగునీరు సరఫరా,విద్యుత్ దీపాలు,బీటీ రోడ్లు,కాలువలు, సామాజిక భవనాలు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. మార్చి 10వ తేదీన జరగనున్న జీవీఎంసీ ఎన్నికల్లో తనకు ఓటు వేయాలి విజయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు పెద్ద ఎత్తున యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాల విద్యకు ప్రయత్నం

**నాడు- నేడు పనులతో బడుల రూపురేఖలు మారుతున్నాయి**

**చిన్నారుల బంగారు భవితకు గట్టి పునాదులు**

శ్రీకాకుళం : అంతర్జాతీయ ప్రమాణాల విద్యకు ప్రయత్నం జరుగుతుందని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ అన్నారు. జిల్లాలో నాడు - నేడు పనులు బాగా జరుగుతుందని అన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మనబడి నాడు - నేడు పై విద్యా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మంగళవారం సమీక్షించారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ మురపాక, చిలకపాలెంలో పనులు పరిశీలించామని, పనులు చక్కగా జరుగుతున్నాయని అన్నారు. మార్చి నెలాఖరు నాటికి పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 15,715, జిల్లాలో 1249 పాఠశాలల పనులు పూర్తి కావాల్సిందే నని స్పష్టం చేసారు. ప్రతి అంశం కంప్యూటరీకరణ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జాగ్వార్ వంటి ఉన్నత నాణ్యత గల వస్తువులను ఉపయోగించడం జరుగుతుందని చెప్పారు. చిన్నారుల ప్రాథమిక హక్కులను నాడు - నేడు పనుల ద్వారా కాపాడుతున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో 4.30 లక్షల మంది ప్రభుత్వ బడులలో ఈ ఏడాది చేరారని చెప్పారు.

నాడు - నేడు పనులు మైండ్ చేసిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్చుతున్నారని, నెల్లూరు జెసి, పార్వతీపురం ఐటిడిఏ పిఓ తన పిల్లలను చేర్పించారని అన్నారు. నాడు - నేడు పనుల ప్రభావం స్పష్టంగా, దీర్ఘకాలం ఉండాలని, దాని ప్రభావం విద్య, విద్యాబోధనపై ఉండాలని ఆయన సూచించారు. దీనికి నిజమైన, వాస్తవ ఫలితాలు కనిపించాలని అన్నారు. పౌరులకు ప్రామాణిక విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందని రాజశేఖర్ తెలిపారు. నాడు- నేడు పనులతో బడుల రూపురేఖలు మారుతున్నాయని, చిన్నారుల బంగారు భవితకు గట్టి పునాదులు పడుతున్నాయని చెప్పారు. పాఠశాలల్లో చెడిపోయిన బల్లలు, కుర్చీలు తదితర సామాగ్రితో నూతన వస్తువులు తయారు చేసి ఉపయోగించే విధంగా చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ 36 మండలాల్లో పనులు పరిశీలించడం శుభ సూచకమని పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఆస్పత్రుల నిర్వహణ తేలిగ్గా తీసుకోవద్దు

విధానాలపై ఎస్‌ఓపీలను తయారుచేయాలని తెలిపారు.ఆస్పత్రిలో పరికరాలు పనిచేయట్లేదన్న మాట ఎక్కడా వినిపించకూడదని అధికారులను ఆదేశించారు. కొత్త ఆస్పత్రుల నిర్మాణం ఎంత ముఖ్యమో, నిర్వహణ అన్నది కూడా అంతే ముఖ్యమని తెలిపారు. ఇన్నివేల కోట్ల ఖర్చుచేసి ఆస్పత్రుల్లో అభివృద్ధి కార్యక్రమాలు, కొత్త ఆసపత్రుల నిర్మాణాలు చేసిన తర్వాత వైద్యులు లేరు, సిబ్బంది లేరు అన్నమాట రాకూడదని సీఎం జగన్ అన్నారు.

**ఎంతమంది వైద్యులు అవసరమో.. అందర్నీ తీసుకోండి**

భవనాలు, వైద్య పరికరాలు, అలాగే పేషెంట్ గది, పడక, అందిస్తున్న ఆహారం, ఆస్పత్రిలో వాతావరణం వీటిలో ఉత్తమ యాజమాన్య విధానాలు తయారుకావాలని సీఎం జగన్ అన్నారు. దీనికోసం ఏవి అవసరమో అన్నీ చేయాలని, ప్రతి ఆస్పత్రినీ కూడా నిర్వహించే యంత్రాంగం సమర్థవంతంగా ఉండాలని తెలిపారు. ఆస్పత్రుల నిర్వహణలో అనుభవమున్న నిపుణులను ఇందులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఆస్పత్రిలో పరిపాలన, క్లినికల్ వ్యవహారాలు రెండింటినీ వేరుగా చూడాలన్నారు. విలేజ్ క్లినిక్‌ల దగ్గరనుంచి బోధనాసుపత్రుల వరకూ ఈ విధానం అమలు కావాలన్నారు. దీనికి ఎస్‌ఓపీలను తయారు చేయాలని తెలిపారు.

**ఆస్పత్రుల నిర్వహణను తేలిగ్గా తీసుకోవద్దు**

ఇదే మాదిరిగా స్కూళ్లలో కూడా నిర్వహణపై గట్టి చర్యలు తీసుకోవాలని, స్కూళ్ల నిర్వహణ ఎలా ఉండాలన్నదానిపై ఎస్‌ఓపీలను తయారుచేయాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు.

**వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్**

మొత్తం వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌లు 10,011, వాటిలో 1,426 పాతవాటి పునరుద్ధరణ చేపట్టాలని, వాటికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. పనులు వేగంగా జరుగుతున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. సెప్టెంబరు నాటికి వాటి నిర్మాణాలను పూర్తి చేయాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. నాడు-నేడు పనులు, బోధనాసుపత్రుల నిర్మాణంలో రూపొందించిన తరహాలోనే, హెల్త్ క్లినిక్‌ల కార్యకలాపాలకు సంబంధించి కూడా ఎస్‌ఓపీలను తయారుచేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. వాటికి సిబ్బంది సరిపడా ఉన్నారా? లేదా? చూడాలని లేని పక్షంలో వాటి భర్తీకి చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

కొత్త పీహెచ్‌సీల నిర్మాణానికి స్థలాల ఎంపిక ప్రక్రియ పూర్తయ్యిందని అధికారులు వెల్లడించారు. అక్టోబరు నాటికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, కొత్తవాటి నిర్మాణం పూర్తవుతుందని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. అర్బన్ ప్రాంతాల్లోని పీహెచ్‌సీల్లో అభివృద్ధి కార్యక్రమాలు, కొత్తవాటి నిర్మాణం కూడా త్వరితగతిన పూర్తిచేసేదిశగా కార్యాచరణ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీనికోసం యుద్ధ ప్రాతిపదికన పనులు చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ ఆస్పత్రుల్లో నాడు - నేడు పనులు డిసెంబర్ నాటికి పూర్తిచేసేలా ముందకెళ్తున్నామని అధికారులు సీఎం వైఎస్ జగన్ దృష్టికి తీసుకువెళ్లారు.

**మెడికల్ కళాశాలలు- మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం**

పాడేరు, పులివెందుల, పిడుగురాళ్ల, మచిలీపట్నం సహా కొత్త మెడికల్ కాలేజీలు, గిరిజన ప్రాంతాల్లో మల్టీ స్పెషాల్టీ ఆస్పత్రులు, తదితర పనులపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష నిర్వహించారు. మార్చి నెలాఖరు కల్లా వైద్యకళాశాలలు, ఆస్పత్రుల నిర్మాణానికి సంబంధించి భూముల సేకరణ, వాటి చెల్లింపులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. మే 15 కల్లా కొత్తగా నిర్మించనున్న అన్ని మెడికల్ కాలేజీలకు టెండర్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వెల్లడించారు. ఉన్న మెడికల్ కాలేజీల్లో కూడా అభివృద్ధి పనులకు ఏప్రిల్ నెలాఖరుకల్లా టెండర్లు ఖరారవుతున్నాయని అధికారులు తెలిపారు.

**రాష్ట్రంలో కోవిడ్ పరిస్థితులు**

రాష్ట్రంలో కరోనా వైరస్ ప్రస్తుత పరిస్థితి, పాజిటివ్ కేసులకు సంబంధించి అధికారులు సీఎం వైఎస్ జగన్‌కు వివరాలు అందించారు. 69 ఆస్పత్రుల్లో 9,625 బెడ్లు ఇంకా అందుబాటులో ఉన్నాయని సీఎంకు తెలిపారు. ప్రస్తుతం వైరస్ విస్తరణ మునుపటి ఉధృతితో లేకపోయినా అప్రమత్తంగానే ఉన్నామని అధికారులు సీఎం జగన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి (వైద్య, ఆరోగ్యశాఖ) ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని), సీఎస్ ఆదిత్యనాథ్ దాస్, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ- ఎంఎస్ఐడీసీ) వీసీ అండ్ ఎండీ వి విజయరామరాజు, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్, ఆరోగ్యశ్రీ సీఈఓ డాక్టర్ ఎ మల్లిఖార్జున, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హరిత క్షేత్ర ఓడరేవులు అభివృద్ధి చేస్తున్నాం

ఓ ప్రకటన విడుదల చేసింది. దేశీయ దిగుమతుల్లో 2030 నాటికి కనీసం 10 శాతం దిగుబడులు రాష్ట్రం నుంచి జరగాలనేదే ప్రభుత్వం లక్ష్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. విశాఖలో మారిటైమ్ ఇండియా-2021 సదస్సులో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం విశాఖలో మారిటైమ్ ఇండియా-2021 సదస్సును ప్రారంభించారు. అనంతరం మారిటైమ్ ఇండియా విజన్-2030 ఈ-బుక్‌ను ప్రధాని ఆవిష్కరించారు.

ప్రారంభోత్సవ సమావేశంలో వర్చువల్ ద్వారా పాల్గొన్న సీఎం జగన్ మాట్లాడుతూ.. ''మారిటైమ్ రంగంలో భారత్ విశిష్ట గుర్తింపు సాధిస్తుంది. మారిటైమ్ ఇండియా సదస్సు ఒక మైలురాయిగా నిలుస్తుంది. గతేడాది నౌకాశ్రయాల ద్వారా 1.2 బిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో రవాణా జరిగింది. నౌకాశ్రయాలపై ఆధారపడి ఇటీవల రాష్ట్రానికి పలు పరిశ్రమలు వచ్చాయి. మరిన్ని అవకాశాలు అందిపుచ్చుకునేలా కొత్తగా రామాయపట్నం, మచిలీపట్నం.. భావనపాడు వద్ద హరిత క్షేత్ర ఓడరేవులను అభివృద్ధి చేస్తున్నాం. గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్స్ ద్వారా పోర్టుల నిర్వహణ అత్యంత సులువు కానుంది. నౌకాశ్రయాలు, ఓడరేవులు పూర్తి సామర్థ్యంతో పనిచేసేలా చర్యలు తీసుకున్నాం.

పెట్టుబడులను విశేషంగా ఆకర్షించేందుకు అనేక చర్యలు తీసుకున్నాం. ఆక్వా వర్సిటీ ఏర్పాటుతోపాటు, 8 ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తున్నాం 100 శాతం ఎఫ్‌డీఐలు, మేక్ ఇన్ ఇండియా, సాగర్‌మాల, భారత్‌మాల వంటి సంస్కరణల ప్రక్రియలు విశేష పురోగతికి దోహదం చేశాయి. ప్రభుత్వ చిత్తశుద్ధి, అంకిత భావానికి ఒక నిదర్శనంలా మారిటైమ్ ఇండియా విజన్-2030 డాక్యుమెంట్ నిలుస్తుంది. సముద్ర యానం ద్వారా ఆర్థిక పరిస్థితిని మరింత మెరుగుపర్చి అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాలన్న స్ఫూర్తిదాయక ఎజెండా ఆదర్శంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ చర్యలు తీసుకుంది.

రాష్ట్రానికి సువిశాలమైన 974 కి.మీ. తీరప్రాంతం ఉంది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ తాజా ర్యాంకింగ్స్ ప్రకారం..సులభతర వాణిజ్యంలో రాష్ట్రం తొలిస్థానంలో నిలిచింది. నౌకాశ్రయాల్లో మౌలిక వసతుల కల్పన, వాటిపై ఆధారపడిన పరిశ్రమలకు..నిరంతర ప్రోత్సాహం ద్వారానే ఇది సాధ్యమైంది.విశాఖలో అతిపెద్ద నౌకాశ్రయంతోపాటు 5 చోట్ల నౌకాశ్రయాలు.. మరో 10 గుర్తించిన ఓడరేవులు ఉన్నాయి. 170 టన్నులకు పైగా సరుకుల రవాణా జరుగుతోంది.కార్గో రవాణాలో ఏపీ రెండో స్థానంలో నిలిచింది. '' అని తెలిపారు.

# సమస్యలు పరిష్కరించకుంటే నన్ను నిలదీయండి

ఓ సామాజిక భవనం మంజూరు చేయాలని అక్కడి మురికివాడల ప్రతినిధులు కోరారు. ఈ మేరకు సర్వే నంబర్ 114లో భవన నిర్మాణానికి సరిపడా ప్రబుత్వ స్థలం ఉందని స్థానికులు తెలిపారు. దీనిపై స్పందించిన విజయసాయి తన ప్రగతి భారత్ ఫౌండేషన్ తరుపున 20 లక్షల నిధులు ఎన్నికల అనంతరం అందజేస్తానని హామీ ఇచ్చారు. అంబేద్కర్ నగర్, ఎకలవ్యకాలనీ, అప్పన్నపాలెం ప్రాంతాల్లో ప్రభుత్వం స్థలాలు గుర్తించి పార్కులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కొండవాలు ప్రాంతాలలో ప్రధాన సమస్య అయిన రక్షణ గోడ నిర్మాణ పనులు చేపడతామని అన్నారు. అంతుకు ముందు 95 వ వార్డు పరిధిలోని వరలక్ష్మి నగర్ జనావాసాల మద్యగల డంపింగ్ యార్డును వేరేచోటుకు తరలిస్తామని అన్నారు. పాపయ్యపాలెంలోని జనావాసల మద్యగల శ్మశాన వాటినను కూడా వేరే ప్రాంతానికి తరలిస్తామని ఆ ప్రాంతంలో పార్కు ఎర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కోవిడ్ కారణంగా టాటా గ్రూపు వారు చేపట్టిన అండర్ గ్రౌండు డ్రైనేజీ నిర్మాణ పనులు ఆ సంస్థ ప్రతినిధులతో మాట్లాడి త్వరితగతిన పూర్తి చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. మురికి వాడలలో సకల మౌళిన సదపాయాలు కల్పించి విశాఖనగరాన్ని అదర్శ నగరంగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి ఉద్దేశ్యమని ఈ మేరకు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తామంతా మురికి వాడలు పర్యటించి అక్కడి సమస్యలను తక్షణమే పరిష్కరించేదిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా మత్స్యకార మురికి వాడ గ్రామమైన పెద్ద జాలారిపేట గ్రామాన్ని దతత్త తీసుకున్నానని గుర్తు చేసారు. ఇప్పటికే పలు మురికివాడల్లో కనీస మౌళిన వసతులు కల్పన, రోడ్డు, కాలువల మరమ్మత్తు పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే అదిప్ రాజు, పాయకపావు పేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్ నాద్ తదితరులు పాల్గొన్నారు.

# 5న రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయాలి



అచ్యుతాపురం : విశాఖ ఉక్కు ప్రవేటీకరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 5 న జరిగె రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయాలని....

సిఐటియు మండల కార్యదర్శి కూండ్రపు సోమునాయుడు, కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కె రాము సదాశివరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కర్రి అప్పారావు, నిర్వాసితుల సంఘం నాయకులు బుద్ధా రంగారావు, పిఏసిఎస్ మాజీ కార్యదర్శి శరగడం సూరిబాబు పిలుపునిచ్చారు. మంగళ వారం మండల కేంద్రమైన అచ్యుతా పురంలో రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయాలని గొడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో చేపడుతున్న బంద్ ను జయప్రదం చేయాలన్నారు.

# ఇంటింటా ప్రచారం లో ముందున్న కాంగ్రెస్ పార్టీ 59వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి షబ్నం



ములగాడ: 59వ వార్డ్ కాంగ్రేస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి షబ్నం వార్డులో పలు ప్రాంతాలలో ప్రచారం చేపట్టారు. మంగళవారం ఇం టింటా ప్రచారం లో భాగంగా వైకాపా, తేదేపా పాలన లో ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారంటూ కరపత్రాలు పంచారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమం జరిగిందని, మళ్ళీ ఆ పాలన రావాలంటే కాంగ్రేస్ కి మద్దతు తెలిపాలని కోరారు. తనను కార్పొరేటర్ గా గెలిపిస్తే మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని, ముఖ్యంగా కొండ వాలు ప్రాంత ప్రజలకు, విద్యుత్, మంచినీరు,విద్య వైద్య సదుపాయాలు, రహదారులు తదితర వసతుల కల్పనకు పెద్దపీట వేస్తానని హామీ ఇచ్చారు.

మార్చి 10న జరగనున్న జీవీఎంసీ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యాలో మహిళలు పాల్గోన్నారు.

# 72వ వార్డు బీజేపిలో భారీగా చేరికలు

*- కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపి జివిఎల్.నరసింహారావు*



గాజువాక : నియోజకవర్గం 72వ వార్డు వుడాకోలనీలో నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి. నరసింగరావు అద్యక్షతన జరిగిన భారతీయ సాంస్కృతిక్ సంఘం ప్రతినిధుల ఆత్మీయ సమావేశంకి ముఖ్య అతిదిగా బీజేపి జాతీయ అధికార ప్రతినిధి, రాజ్యసభ సభ్యులు జి.వి.ఎల్ నరసింహారావు, గౌరవ అతిదిగా కార్పొరేటర్ అభ్యర్ధి సిరసపల్లి నూకరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ మన ప్రదాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందు తున్నదన్నారు. జనసేన బలపరిచిన బీజేపి కార్పొరేటర్ అభ్యర్ధి సిరసపల్లి .నూకరాజు కి కమలం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్ధించారు. నూకరాజు ని గెలిపిస్తే మోదీని గెలిపించినట్లేనని అన్నారు. నూకరాజు మాట్లాడుతూ తనను గెలిపిస్తే వార్డులోని అందరి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వివిద రాష్ట్రాల నుండి వచ్చి గాజువాక పారిశ్రామిక ప్రాంతం 72వ వార్డు లో నివాసం ఉంటున్న 200 మంది కార్యకర్తలు బి.యస్.యస్ సంఘం పెద్దలు ఉపాధ్య , శర్మ, కే.ఎన్.ఆర్ ఆద్వర్యంలో భారతీయ జనతా పార్టీ లో జాయిన్ అయ్యారు. జీ.వి.ఎల్ చేతుల మీదుగా వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భారీగా ఉత్తర భారతీయులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# 31వ వార్డు టీడీపీ అభ్యర్థి వానపల్లి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



విశాఖపట్నం : 31 వ వార్డు టీడీపీ అభ్యర్థి వానపల్లి రవికుమార్ మంగళవారం డాబాగార్డెన్స్ లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రచారంలో వార్డు అధ్యక్షులు సారిపల్లి మహేష్, అప్పారావు, నరేష్, విజయ్, సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు లోహిత్, ఖుషాల్, మౌళి, నాయకులునాని, వెంకీ, శ్రీను,సురేష్, ప్రసాద్ లతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 7 వ డివిజన్ వార్డు ప్రచారం లో బీజేపీ సీనియర్ నాయకులు, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నర్సింహారావుకు సత్కారం



విశాఖపట్నం : విజయనగరం కార్పొరేషన్ పురపాలక ఎన్నికల్లో భాగంగా 7 వ డివిజన్ వార్డు ప్రచారం లో భాగంగా పర్యటనకు వచ్చిన బీజేపీ సీనియర్ నాయకులు, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నర్సింహారావు ను సత్కరించిన, నాగవంశ సాంస్కృతిక వేదిక అధ్యక్షులు, రాష్ట్ర బీసీ సంఘం ఉపాధ్యక్షులు, బీజేపీ సీనియర్ నాయకులు ముని శ్రీరామకృష్ణ, చిత్రం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డి పావని, అభ్యర్థి మాన్యాల రూపవతి.

# జనసేన సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేస్తున్న 53వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి నీరుకొండ దివాకర్



విశాఖపట్నం : ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవార హుస్సేన్ నగర్ లో 53 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి అయిన నీరు కొండ దివాకర్ స్థానిక ప్రజలను కలిసి వార్డు సమస్య లు తెలుసుకుని, వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇస్తూ జనసేన సిద్ధాంతాలను ప్రజలకు తెలియచేస్తూ ఇంటింటి ప్రచారం చేయటం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి అయినటువంటి శ్రీమతి పసుపు లేటి ఉషాకిరణ్ పాల్గొన్నారు, అలాగే పెద్దఎత్తున జనసైనికులు వీర మహిళలు పాల్గొనటం జరిగినది.

# 29వ వార్డు టీడీపీ అభ్యర్థి బొట్ట పరదేశి యాదవ్ ఇంటింటి ప్రచార కార్యక్రమం



విశాఖపట్నం : 29వ వార్డు టీడీపీ అభ్యర్థి బొట్ట పరదేశి యాదవ్ కార్యకర్తలతో కలిసి మంగళవారం అంథోని నగర్, వెంకటపటిరాజు నగర్ తదితరులు ప్రాంతాలలో ఇంటి..ఇంటి కి వెళ్ళి ప్రచారం చేయడం జరిగినది. ఈ సందర్భంగా యాదవ్ మాట్లాడుతూ నిత్యావసరాల ధరలు అదుపు చేయడం,పెన్సనలు, రేషన్ కార్డ్ లేని వారికి అర్హులైన వారికి వచ్చేటట్లు కృషి చేస్తానని వార్డ్ పర్యటనలో భరోసా ఇచ్చాము. పూర్తి అవగాహన ఉండి, సమస్యల పరిష్కారం పై నాకు అవకాశం ఇస్తే వార్డ్ ని అభివృధి చేసి చూపిస్తా సమస్యల పై ప్రతీ రోజూ అందు బాటులో ఉండి వార్డ్ సమస్యల పరిష్కారం కోసం కృషి చెస్తాను అని చెపారు. మా కార్యకర్త సహకారంతోఇంకా విస్తృత ప్రచారం చేయడం ద్వారా ముందుకి వెళతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సీనియ కార్యకర్తలు, జోగ యెల్లాజి, సూరి బాబు, దుక్క మంగవేణీ,జోగ వెంకట రమణ, పొల్లిపల్లి కృష్ణ, పళ్ల మధు,ఒమ్మి శ్రీను రాయన బంగార రాజు, జోగ మూర్తి,మన్యల చిన్నమ్మలు, నరసియమ్మ,,చందక లక్ష్మి,పైడి రాజు, బంగారరాజు,ఒమ్మి యెర్రాజి, ,పాసి అప్పారావు,జోగ శ్రీకాంత్, సుబ్బ రావు, ఒమ్మి సాయి, బండి అప్పల రాజు, అచారి, తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ దూరవిద్య డైరెక్టర్ గా ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు



ఆంధ్రాయూనివర్శిటీ : ఏయూ దూరవిద్య డైరెక్టర్ గా ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ సంచాలకులు ప్రొఫెసర్ హరిప్రకాష్ ఆయనకు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ విశ్వేశ్వరావు మాట్లాడుతూ దూర విద్యకు పూర్వ వైభవం తీసుకొస్తానని పేర్కొన్నారు.

ఈ యకార్యక్రమంలో డాక్టర్ పైడి వెంకట రావు, ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ పి.చిన్నారావు, డాక్టర్ హెచ్.లక్ష్మణరావు, కె.రవి తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ మేయర్ పీఠాన్ని గెలుచుకుందాయి : గంటా పిలుపు



విశాఖపట్నం : జీవీఎంసీ ఎన్నికలలో ఉత్తర నియోజక వర్గ అభ్యర్థులందరూ కష్టించి పనిచేయాలని,జీవీఎంసీ మేయర్ పీఠాన్ని గెలుచుకోవాలని విశాఖ ఉత్తర నియోజకవర్గ గౌరవ శాసనసభ్యుడు గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.బుధవారం పార్టీ ఎంపిక చేసిన ఉత్తర నియోజక వర్గ కార్పొరేటర్ అభ్యర్థులకు బి ఫారములను గంటా అందచేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పై ప్రజలకున్న అభిమానాన్ని ఓట్ల రూపంలో దక్కించుకోవాలన్నారు. తెలుగుదేశం పరిపాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. అలాగే హుద్ హుద్ తుఫాను సమయంలో తెలుగుదేశం నాయకులు చేసిన సేవాకార్యక్రమాలను ప్రజలు గుర్తుచేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, నియోజకవర్గ ఇన్చార్జ్ విజయబాబు పార్టీ తూర్పు నియోజక వర్గ కార్పొరేటర్ అభ్యర్థులు పాల్గొన్నారు.


# వార్డు ప్రజల గుండెల్లో బెహరా శివదేవి



గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా నగర మంతా ప్రచారాలు ఊరేగింపులుతో కోలాహలంగా ఉంది నగరంలో ఒక భాగమైన 92వ వార్డులొ వైసీపీ అభ్యర్థి బెహరా శివ దేవి తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు ప్రచారంలో భాగంగా తన శ్రీవారు బెహరా భాస్కర్ రావు తో కలిసి గడప గడపకు తిరిగి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు ఈ సందర్భంగా జగదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలన్నీ అర్హులైన ప్రతి పేదవాడికి అందే విధంగా కృషి చేస్తామని ఎవరికైనా అందని ఎడల తనను సంప్రదిస్తే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని పార్టీ గెలుపునకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు బంట కాలనీ ప్రజలు భాస్కర రావు దంపతులను గజమాలతో సత్కరించారు మీ గెలుపు ఎంతైనా అవసరమని మీ గెలుపునకు అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బెహరా చైతన్య, బెహరారవితేజ, వార్డు అధ్యక్షులు జి అప్పలస్వామి నాయుడు గేదెల మురళీకృష్ణ కంపర సత్తిబాబు జగదీష్, శంకర్రావు, ఎం. శ్రీనివాసరెడ్డి, బి.శ్రీను, షేక్ వల్లి ఇంకా పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యం అంటున్న యాదగిరి మణి

## వైఎస్సార్సీపీ ఆరో వార్డు అభ్యర్థిని ప్రజలతో కలిసి వార్డులో ప్రచారం



నర్సీపట్నం : సంక్షేమమే లక్ష్యంగా ఆరో వార్డు అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ అభ్యర్థి యాదగిరి మణి ప్రచారాన్ని ప్రారంభించారు. ఇప్పటికే ఎమ్మెల్యే తన వార్డుల్లో పర్యటించి వార్డులో ప్రజల యొక్క అవసరాలు తీర్చేందుకు హామీ ఇచ్చారు. యాదగిరి మణి ని గెలిపించడం ద్వారా అభివృద్ధికి ద్వారాలు తెరుచుకున్నాయి అని పిలుపునిచ్చారు.

దీనికి తోడు యాదగిరి శేషు కరోనా సమయంలో చేసిన ఉచిత పంపిణీ ఇటీవల సంక్రాంతికి ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం, కరోనా సమయంలో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించడం. వార్డులో అవసరం ఉన్నవారికి అర్జెంటుగా స్పందించడం, వంటి పనులు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఆరో వార్డు లో యాదగిరి మణి గెలుపు సునాయాసంగా జరుగుతుందని పట్టణ వైఎస్ఆర్సీపీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం

**అరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచిపెంట శాంతకుమారి**



అరకులోయ : విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం అరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు బిజెపి ఖబర్దార్ ఉక్కు పరిశ్రమ ప్రైవేటు పరం చేస్తే చూస్తూ ఊరుకోం ప్రతి ఒక్కరూ ఉద్యమానికి సిద్ధంగా ఉన్నాం ఐదు కోట్ల ఆంధ్రుల మనోభావాల్ని దెబ్బతీసే విధంగా ఏపీ వైసిపి పార్టీలు కావలసిన నాటకం ఆడుతున్నారు ఇకపై బిజెపి వైసిపి కి ఓటు వేసి గెలిపిస్తే ఐదు కోట్ల ప్రజలకు తీరని నష్టం వాటిల్లుతుందని ఇకనైనా ప్రజలు తెలుసుకోవాలి విశాఖపట్నం జరుగుతున్న మనీ పవన్ తెలియజేస్తూ ఇటువంటి ఆలోచన తీవ్రంగా కాంగ్రెస్ పార్టీ నుండి ఖండిస్తున్నాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పలువురు నాయకులు పాల్గొన్నారు

# విజయభాను సంపాదకీయం

## అంతరిక్షంలో ప్రైవేటు రంగం

మన దేశ అంతరిక్ష రంగంలో ప్రైవేటు సంస్థలను ప్రోత్సహించే కార్యక్రమం ఆదివారం నాటి ప్రయోగంతో కీలకమలుపు తిరిగింది. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) వాణిజ్య విభాగమైన న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) ఈ ప్రయోగం జరపడం విశేషం. భవిష్యత్తులో అంతరిక్ష ప్రయోగాలు, సేవల రంగంలో ప్రైవేటు సంస్థలకు రాచబాట వేయడానికి ఈ ప్రయోగం దోహదపడుతుంది. రాకెట్లు, ప్రయోగ వాహనాలు మొదలుకొని సేవల వరకు ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఎన్ఎస్ఐఎల్‌తో పాటు ఇన్‌స్పేస్ సంస్థను ఏర్పాటు చేయడం గమనార్హం.

అంతరిక్ష రంగంలో మన దేశ ప్రైవేటు సంస్థలు ఇప్పటికే ప్రవేశించాయి. అయితే కొన్ని విడి భాగాల సరఫరా, కూర్పు వరకే పరిమితమయ్యాయి. అంతరిక్ష రంగంలో భాగస్వామ్యం అంటే రాకెట్లు తయారు చేయడం, ప్రయోగించడం మాత్రమే కాదు. అంతరిక్షరంగ వ్యాపారంలో రాకెట్లు, ప్రయోగవాహనాల మార్కెట్ రెండు శాతమే. పైగా వీటికి ఎక్కువ సాంకేతిక స్థోమత, వనరులు అవసరం. ఇందుకు భిన్నంగా వాతావరణం, వ్యవసాయం, రవాణా, నగర ప్రణాళిక వంటి అనేక రంగాలలో అంతరిక్ష సేవలు విస్తరించబోతున్నాయి. ఇస్రో భవిష్యత్తులో అంతరిక్ష పరిశోధనలకు పరిమితమవుతుంది. సూర్యుడు, చంద్రుడు, సుదూర గగన తలంలోని రహస్యాలపై పరిశోధనలు సాగించవచ్చు. అంతరిక్షంలోకి, చంద్రుడు, అంగారకుడిపైకి మానవులను పంపడం వంటి ప్రాజెక్టులు చేపట్టవలసి ఉంటుంది. విభిన్న రంగాలలో సేవలను అందించే కార్యక్రమాలను మాత్రం ప్రైవేటు సంస్థలు చేపడతాయి.

ప్రపంచ అంతరిక్ష వాణిజ్య రంగంలో మన సంస్థల వాటా మూడు శాతమే. మన దేశ సంస్థలను ప్రోత్సహించే వ్యూహాన్ని ఇప్పటికే కేంద్రం రూపొందించింది. ఈ క్రమంలో ఏర్పడినదే ఎన్ఎస్ఐఎల్ పబ్లిక్ రంగ సంస్థ. చిన్న ఉపగ్రహాల తయారీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రైవేటు సంస్థలకు అంద చేయడం, ప్రయోగవాహనాలను ప్రైవేటుతో కలిసి తయారు చేయడం, వివిధ రంగాలలో అంతరిక్ష సేవలను మార్కెట్ చేయడం మొదలైన బాధ్యతలను ఎన్ఎస్ఐఎల్ చేపడుతుంది. వివిధ రంగాల అవసరాలను గుర్తించి, సేవలను అందించడంలో ఇన్‌స్పేస్ సంధానకర్తలా, ప్రేరకంగా పనిచేస్తుంది. అయితే ఈ ప్రైవేటీకరణ ప్రక్రియలో జాగరూకత కూడా అవసరం. గతంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దేవాస్ సంస్థ నిర్వహించిన పాత్ర వివాదాస్పదమైంది. ఆశ్రిత పక్షపాతం, విదేశీ నిధులు, దేశ రక్షణ వంటి కోణాల్లో ఆచితూచి, సందేహాలకు తావులేకుండా వ్యవహరించాలి.

## నామినేషన్లు ఉపసంహరించుకున్న అభ్యర్థులు

భీమునిపట్నం: జివిఎంసి భీమిలి జోన్ గల 4వార్డులలో పోటీ చేయుటకు నామినేషన్లు వేసిన వారిలో మంగళవారం కొందరు అభ్యర్థులు ఉపసంహరించుకున్నట్లు రిటర్నింగ్ అధికారి కె.త్రినాధస్వామి చెప్పారు. రెండోవార్డు కు సంబంధించిన వియ్యపు ఉమాదేవి,జీరు నందకుమారి(వైఎస్ ఆర్ పార్టీ),రాంబోతు భూలక్ష్మీ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్), మూడవ వార్డుకు సంబంధించిన కదిరి తులసి(వైఎస్సార్ పార్టీ) పైడి పల్లి ఎల్లమ్మ(తెలుగుదేశం పార్టీ)నాలుగోవ వార్డుకి సంబంధించిన దౌలపల్లి లక్ష్మీ(వైస్సార్ పార్టీ),రాజు తోలాడ (స్వతంత్ర్య అభ్యర్థి) లు ఉపసంహరించుకున్నట్లు తెలిపారు.

అంతేకాకుండా ఎవరైనా తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నట్లు అయితే ఉపసంహరణ ధరఖాస్తును రిటర్నింగ్ అధికారికి ఇవ్వాలని ఆయన చెప్పారు. భి- ఫార్మ్ సమర్పించవలసిన వారు కూడా ఈరోజు 3గంటలలోపు సమర్పించాలనీ ఆయన అన్నారు.

# 6వవార్డులో దూసుకుపోతున్న ప్రియాంక



మధురవాడ : మధురవాడ భగవాన్ దాస్ కాలినిలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మంగళవారం వైసీపీ అభ్యర్థి డాక్టర్ లక్ష్మి ప్రియాంక పాల్గున్నారు, విశాఖ భీమిలి నియోజకవర్గ 6 వ వార్డ్ భగవాన్ దాస్ కాలొనీ అలాగే కొమ్మాది కే 3 కాలినిలలో ఆమె గడప గడపకు తిరిగి ప్రచారం నిర్వహించి కాలిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ త్రాగునీటి, పారిశుధ్యం, రహదారుల వంటి సమస్యలు తమ దృష్టికి వచ్చాయని త్వరలోనే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్, మహేష్, బొట్టా అప్పలరాజు, కనకరాజు, నగరాల చైర్ పర్సన్ పిళ్ళా సుజాత, కండపల్లి వరలక్ష్మి, జనార్ధన స్వామి, ఉండా రమణ, నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు నిరసనగా నేడు పబ్లిక్ వాయిస్

### - స్టీల్ ప్లాంట్ అఖిలపక్ష ఉద్యమ నేతలు చేతులమీదుగా పోస్టర్ రిలీజ్

### - హాజరుకానున్న పిసిసి అధ్యక్షుడు డాక్టర్ సాకే శైలజనాథ్



విశాఖసిటీ : నగర కాంగ్రెస్ మరియు విశాఖఉక్కు కాంగ్రెస్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది . స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిరసిస్తూ ప్రజాభిప్రాయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసే కాలక్రమంగా రూపొందించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ సాకే శైలజనాథ్ పాల్గొంటున్నారు.

కార్యక్రమం రేపు సాయంత్రం ఐదు గంటలకు రైల్వే న్యూ కాలనీఆర్చ్ లోపలజరుగుతున్నది భవిష్యత్తులో ప్రైవేటీకరణ నిలుపుదల చేయడానికి ప్రజా పోరాటం నిర్మిస్తామని నాయకులు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు సంకు వెంకటేశ్వరరావు రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జి ఏ నారాయణ రావు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి విశాఖ ఉక్కు ఉద్యమం పరిరక్షణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గంప గోవిందరాజు.. ఉక్కు ఉద్యమ నాయకులుసిపిఎం నాయకులు సిహెచ్ నర్సింగరావు ఆదినారాయణ.. గంధం వెంకట్రావు మంత్రి రాజశేఖర్ భీమిలి ఇన్చార్జ్ తెడ్డు రామదాసు, పరదేశి మొదలైన నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నగర కాంగ్రెస్ కార్యాలయంలో జరిగినది ప్రజలందరూ కూడా నేటి కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపు ఇవ్వడం జరిగింది.

## బియ్యం పంపిణీ వాహనాల రాకను తెలియజేయాలి

శ్రీకాకుళం : : బియ్యం పంపిణీ వాహనాల రాకను ముందుగా తెలియజేయాలని పౌర సరఫరాల శాఖ కమీషనర్ కోన శశిధర్ అన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు, పౌర సరఫరాల శాఖ, సంస్థ అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్షించారు. కమీషనర్ మాట్లాడుతూ జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని చెప్పారు. శ్రీకాకుళం జిల్లాలో విజయవంతంగా అమలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కొత్త ఫార్మాట్ లో చేపట్టడం జరిగిందని దానిని వివరించాలని సూచించారు. గతంలో

పేకేట్ల రూపం నుండి మార్పు చేసి తూనిక వేసి అందించడం జరుగుతుందని తెలిపారు. తద్వారా నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించవచ్చని పేర్కొన్నారు. గతంలో కొన్ని కెదులలో పేకెట్లను ప్రక్క ఇంట్లో లేదా ఇతర ప్రదేశాల్లో పెట్టేవారని, తరువాత బయోమెట్రిక్ తీసుకునేవారని చెప్పారు. ప్రస్తుతం అందుకు అవకాశం లేదని వాహనం ఉన్నప్పుడు రేషన్ తీసుకోవాలని తద్వారా కచ్చితంగా లబ్ధిదారులకు చేరుతుందని పేర్కొన్నారు. విధానాన్ని ఎందుకు మార్పు చేసామనేది ప్రజలకు తెలియజేయాలని సూచించారు. వాలంటీర్లు క్రియాశీలకంగా ఉన్న చోట్ల బాగా జరుగుతుందని అన్నారు. వాలంటీర్లు ముందుగానే వాహనం రాకను తెలియజేయాలని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ ను తీసుకోవచ్చని, పోర్టబిలిటీ ఉందని కమీషనర్ స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లాలో కార్యక్రమం బాగా అమలు జరుగుతుందని చెప్పారు.

## కవి సమయం

### 'సంస్కరించుకుందాం'

అంకితభావం... త్యాగనిరతి... సేవా ధృక్పథం లాంటి
ఆదర్శభావ లక్షణాల ఆనవాళ్లు అంతరించి పోతుంటే...
అవినీతి... ఉన్మాదం... ఉగ్రవాదపు పోకడల
ఊడలు పాకుతూ... ఉసురులు పోసుకుని... ఊపిరిలు హరిస్తుంటే...
విజ్ఞత... విలువలు... విధేయతలను జనం విస్మరిస్తుంటే...
మానవీయ సంబంధాలు మరుగున పడిపోతుంటే...
మమతానురాగాలు మసకబారి పోతుంటే...
ఘన సంస్కృతిని నేడు గెద్దల పాలు చేస్తుంటే...
ప్రగతీ ఉంది... దిగజారుడుతనం పెరిగింది
ఉపేక్షిస్తే... మన ఔనత్యాన్ని కోల్పోతాం
జాగృతమై మనం... సంస్కరించే దిశగా సాగుదాం...


...రచయిత
కె.వి.ఎస్. నరసింహం

## పంచాంగం

| మాసం : మాఘ ; తిది : చవితి ఉ.7.00; పంచమి తె.4.37; చిత్ర 7.23; స్వాతి తె.5.42; వ.మ.12.35ల 2.04. | బుధవారం 03-02-2021 |
|---|---|

**a మేషం** : ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు దూరంగా ఉండటం మంచిది. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి మార్పులు అనుకూలిస్తాయి. కీలకమైన వ్యవహారాల్లో తీసుకున్న నిర్ణయాల వల్ల కష్టనష్టాలు ఎదుర్కొంటారు. వాహనం నడుపుటలో మెలకువ అవసరం. **b వృషభం** : ప్రముఖులు, సన్నిహితుల కలయిక సాధ్యంకాదు. నిరుద్యోగయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలో చనలు పలు విధాలుగా ఉంటాయి. ఆత్మీయులకు విలువైన బహుమతులు అంది స్తారు. ఉద్యోగస్తులు ఎదురుచూస్తున్న ప్రమోషన్ అందుకుంటారు. **C మిధునం** : అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైనా సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులకు, జాయింటు వ్యాపారస్తుల శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. గతంలో విడిపోయిన భార్యాభర్తలు తిరిగీ కలిసే అవకాశం ఉంది. నిత్యావసర వస్తు స్టాకిస్టులకు లాభదాయకం. **d కర్కాటకం** : మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. ఉద్యోగం చేయు స్త్రీలకు దూరప్రాంతాలకు బదిలీలు అవుతాయి. శస్త్ర చికిత్స చేయునప్పుడు వైద్యులకు ఏకాగ్రత అవసరం. కార్మికులకు, ప్రైవేటు సంస్థలందు పనిచేసే క్రింది ఉద్యోగస్తులకు తగిన గుర్తింపు లభిస్తుంది. **e సింహం** : సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాల గూర్చి తగాదాలు రావచ్చు. ప్రముఖుల ద్వారా ఉద్యోగస్తులు కొత్త పనులు చేపడతారు. చేపట్టిన పనులు అర్థాంతరంగా ముగించాల్సి వస్తుంది. కుటుంబంలో ఒకరి ధోరణి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. నూతన వ్యాపారాలు ప్రారంభించేందుకు అనువైన సమయం. కోర్టు వ్యవ హారాలు వాయిదా పడుట మంచిది. **f కన్య** : నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లకు ఓర్పు , నేర్పు ఎంతో ముఖ్యం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఇతరులను అతిగా విశ్వసించటం వల్ల నష్టపోయే ప్రమాదం ఉంది జాగ్రత్త వహించండి. బంధుమిత్రులతో కీలకమైన విషయాలు చర్చలు జరుపుతారు. ఖర్చులు ప్రయోజనకరం. **g తుల** : కొన్ని ముఖ్యమైన విషయాల్లో పట్టువిడుపు ధోరణితో వ్యవహరించటం మంచిది. వైద్యులకు ఒత్తిడి, ఇంజనీరింగ్‌లకు సంతృప్తి, ప్లీడర్లకు చికాకులు తప్పవు. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక వ్యాపారులకు మందకొడిగా ఉంటుంది. పారిశ్రామిక, కార్మిక సంబంధ బాంధవ్యాలు మెరుగవుతాయి. మీ శత్రువులే మీకు మిత్రులై సహాయ, సహకారాలను అందిస్తారు. **h వృశ్చికం** : ఉత్తర ప్రత్యుత్తరాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వృత్తి, వ్యాపారులకు ఆశించినంతగా పురోభివృద్ధి ఉండదు. ఉద్యోగస్తులు పదోన్నతి కోసం చేసే యత్నాలు కొంతవరకు సఫలం అవుతాయి. ప్రయాణాలు, ఇతర కార్యక్రమాలు వాయిదా పడతాయి. నిరుద్యోగులు ఉద్యోగాలకై చేయు ప్రయత్నాలు ఆశాజనకంగా సాగుతాయి. **i ధనుస్సు** : స్త్రీలకు అలంకరణలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. ఉద్యోగస్తులు తోటివారి నుండి ఆహ్వానాలు అందుకుంటారు. ఒక ముఖ్య విషయమై న్యాయసలహా పొందవలసి వస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి శుభదాయకం. ప్రైవేటు సంస్థల్లోని వారికి ఊహించని మార్పులు సంభవిస్తాయి. ప్రేమికులు శుభవార్తలు వింటారు. **j మకరం** : గృహంలో మార్పులు, చేర్పులకై చేయు ప్రయత్నాలు వాయిదా పడతాయి. కుటుంబీకుల ఆరోగ్యంలో శ్రద్ధ వహిస్తారు. ఒక విషయంలో మీ జీవిత భాగస్వామి సలహా పాటించటంవల్ల కలసి రాగలదు. ఉపాధి పథకాల దిశగా నిరుద్యోగుల ఆలోచనలు ఉంటాయి. విదేశీయాన యత్నాలలో ఆటంకాలు తొలగిపోగలవు. పరోపకారానికి పోయి సమస్యలు తెచ్చుకోకండి. **k కుంభం** :ఉద్యోగస్తులు అధికారులతో ఏకీభవించలేరు. ఏజెంట్లకు, బ్రోకర్లకు పురోభివృద్ధి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్ల విషయంలో ప్రతికూలతలు, చికాకులు ఎదురవుతాయి. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల్లోని వారి శ్రమకు తగిన ప్రతిఫలం కానరాదు. **L మీనం** : మిత్రుల నుండి ఒక ముఖ్య సమాచారం అందుకుంటారు. విద్యార్థినులు పట్టుదలతో శ్రమించిన సత్ఫలితాలు సాధించగలరు. ఆరోగ్యం విషయంలో అధికమైన జాగ్రత్త అవసరం. అవివాహితులకు శుభదాయకమైన వార్తలు తెలుస్తాయి. క్రయవిక్రయాలు సామాన్యం. కొత్త కొత్త వ్యాపార రంగాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ముఖ్యుల గురించి ధనం వెచ్చిస్తారు.

# గౌతమ బుద్ధుని చరిత్ర



క్రీస్తు పూర్వం 2556 సం॥లో శాక్య వంశం నందు శుద్ధోదన, మహా మాయ పుణ్య దంపతులకు సిద్ధార్థుడు జన్మించినాడు. తన 29వ ఏట శాక్య రాజ్యానికి, కొలియ రాజ్యానికి మధ్య జలాల పంపకాలలో ఘర్షణ తలెత్తి యుద్ధంగా మారినప్పుడు ఆ యుద్ధాన్ని వ్యతిరేకించిన కారణంగా రాజ్యాన్ని, భార్య బిడ్డలని వదిలి వైశాఖి పౌర్ణమినాడు మహాభి నిష్క్రమణ చేయడం జరిగింది. మానవాళికి అసలు దుఃఖం ఎందుకు వస్తుంది.

అని శోధించే భాగంలో అనేక గురువలని కలిసినా సమాధానం లభించక స్వయంగా తెలిసికొనుటకు బుద్ధగయ(పాట్నా) నందు 49రోజులు తనలో తాను శోధించుకుని (ధ్యానం ద్వారా) ప్రకృతి ధర్మాన్ని (అనిత్యత) పనులకు మూలమైన మనసుని ఆవిష్క రించడం జరిగింది.

అదేవిధంగా వైశాఖ పౌర్ణమి రోజున జ్ఞానోదయమైన సిద్ధార్థుడు బుద్ధుడైనాడు.

దుఃఖానికి కారణం మితిమీరిన చెడు కోరికలు, అత్యాశ, కోపం, ద్వేషం, చెడు వ్యామోహం (ప్రియులతో వియోగం, అప్రియులతో సహవాసం, పేదరికం, అసంతృప్తి, విచారాలు, నిరాశ మొ॥నవి) అని పేర్కొన్నారు.

ఆ కాలంలో దేవుడు, ఆత్మ, స్వర్గం, నరకం, యజ్ఞాలు, జంతుబలులు, మూఢనమ్మకాలు, కర్మకాండలు, పిండదానాలు, కులాల బానిసత్వంతో అంతటా అజ్ఞానంతో కూడిన అంధకారం ఆవరించి ఉన్నది.

మనిషి ఆత్మ, పరమాత్మలను నమ్మడానికి కారణం తనలోని చెడు కోరకలను సమర్థించుకోవడానికి వీటిన్నంటినీ రూపుమాపి గౌతమబుద్ధుడు తన ధర్మంలో మనిషి, మనసు, నీతి, సమత, స్వేచ్ఛ, సోదరభావం, ప్రజ్ఞ, కరుణ, శీలం, మైత్రి, స్వచ్ఛత, ప్రతీది అశాశ్వతం, ధనాపేక్ష లేకుండా కార్యాకారణ సిద్ధాంతం, నిర్మాణంతో విశ్వాన్ని వెలుగుతో నింపడం జరిగింది.

అనగా ఇంద్రియాలను అదుపుచేసి తన మనసుని జయించినప్పుడే అతను ప్రపంచ విజేత అని చెప్పడం జరిగింది.

ప్రతి మనిషికి కోపం, ద్వేషం, చెడు వ్యామోహాలను జయించి నప్పుడే ముక్తి అని ఆ మార్గాన్ని అష్టాంగమార్గం (లేదా) మధ్యమ

## సంకీర్తన

మార్గం అంటారు.

అందులో 1)సరైన చూపు 2)సరైన ఆశయం 3)సరైన చర్యలు 4)సరైన వాక్కు 5)సరైన సంపాద 6)సరైన కృషి 7)సరైన ధ్యానం (కుశల బుద్ధి)లను పొందుపరచడం జరిగింది. పై వాటిని ఆచరిస్తే మనిషిలో చెడు కోరికలు, కోపం, ద్వేషం, వ్యామోహం తొలగిపోతాయి.

అదేవిధంగా మోక్షానికి శరీరాన్ని ఉపవాసాలతో పీడించడం, విపరీత సుఖభోగాలు అనుభవించడం తప్పు అని మనసులోని భ్రమలను తొలగించి తనను తాను అదుపుచేయడం ద్వారానే ప్రతి మనిషికి శాంతి, వాస్తవ దృష్టి ముక్తి, జ్ఞానాన్ని పొందినప్పుడు నిర్మాణ మార్గం లభిస్తుంది. ఈ విధంగా మనిషికి, వ్యవస్థకి వ్యక్తి సుఖం, సమిష్టి సుఖం లభింపచేసేదే అసలైన ధర్మం ని మనకు గౌతమబుద్ధుడు వివరించడం జరిగింది.

**CHANGE OF NAME**

I, MOLLI TEJASWANI (Old name) D/o. Molli Srinu Babu residing at D.No. 12- 418/3/1, Thotagaruvu, Sector-1, Arilova, Visakhapatnam - 530040. Changing my name from MOLLI TEJASWANI (Old name) to MOLLI THOSHIKA SRI (NEW NAME), hence forth I am being called as MOLLI THOSHIKA SRI (NEW NAME) for all purposes.

గ్రామీణ ఎస్సీ యువతీ యువకులకు సిఐఐ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లాజిస్టిక్స్, ఎన్.ఎస్.ఎఫ్.డి.సి వారి ఆధ్వర్యంలో నైపుణ్య అభివృద్ధి ఉచిత శిక్షణా కార్యక్రమం విశాఖపట్నం, కంచరపాలెంలో ఇవ్వడం జరుగుతుంది. ఇందులో భాగంగా లాజిస్టిక్స్ సెక్టారులో వేర్‌హౌస్ అసోషియేట్ కోర్సునందు 90 రోజుల పాటు శిక్షణ ఇవ్వబడును. శిక్షణ అనంతరం ఉద్యోగం మరియు ప్రతీ నెల 1500 స్టై ఫండ్ ఇవ్వబడును. ఇందుకు కావాల్సిన పత్రాలు ఆధార్ కార్డు, స్కూల్ సర్టిఫికేట్, బ్యాంకు పాస్ బుక్, కాస్ట్, ఇన్‌కమ్ సర్టిఫికేట్ జతపరచవలసిందిగా కోరుతున్నాం.

సెల్ నెం : 9652346912

## నంది అవార్డు అందుకున్న చెల్లుబోయిన నాగేశ్వరరావు




విశాఖపట్నం : చెల్లుబోయిన నాగేశ్వరరావు కు జిల్లా పీసపాల్లో అసోసియేషన్ సెక్రెటరీ, క్రీడా శిక్షకులు నంది అవార్డు అందుకున్నారు. విశాఖపట్నం వారికి ఫిలిం చాంబర్స్ మరియు ఆధారణాలయం చారిటీస్ సమర్పణలో "వేదిక క్రియేటివిటీ, కల్చరల్, టాలెంట్ & వేరియస్ స్కిల్స్ సొసైటీ వారిచే (తెలుగు జాతీయ నంది) విశిష్ట ప్రతిభా పురస్కార ప్రధానోత్సవం 2021 విజయవాడ వేదికగా గాంధీనగరంలో జరిగింది.

## వేసవికాలంలో పశువులకు నీరు ఎక్కువగా త్రాగించాలి

### పశు వైద్యాధికారి భరత్

అనంతగిరి : గుమ్మకోట గ్రామ పంచాయితీలో కాశీపట్నం పశు వైద్యాధికారి డా.కె.భరత్ కుమార్ మరియు పశువైద్య సిబ్బందిపలు వైద్య సేవలు,అందించారు. గుమ్మకోట గ్రామంలో గొర్రెలు అనారోగ్యానికి గురవుతున్నాయనే సమాచారం మేరకు పేడ పరీక్ష చేసి వ్యాధికి సంబంధించిన నట్టల నివారణ మందులు అందించారు. శ్వాస కోస ఇబ్బందులు ఉన్న వాటికి తగిన ఇంజెక్షన్లు ఇచ్చారు. ఎప్పటికప్పుడు పశువుల పాకలు శుభ్ర పరచు కోవాలని రైతులకు తెలియ చేశారు. అలాగే పంచాయతీలో గ్రామాలైన చిప్పపల్లి, దబ్బలపాడు గ్రామాలు సందర్శించి, రైతులతో పశువుల ఆరోగ్యంపై ఆరా తీసి తగు జాగ్రత్తలు తెలియ చేశారు. ఎండాకాలంలో పశువులకుతగినంతత్రాగునీరు,పచ్చిమేత అందించాలని రైతులకు అవగాహన కల్పించారు.

## ఎన్నికల్లో పాల్గొనే పిఓ, ఎపిఓలకు శిక్షణా కార్యక్రమం

భీమునిపట్నం : ఎన్నికల్లో పాల్గొనే పి.ఒ,ఎపిఒ లకు స్థానిక మార్కెట్ కమి టీ యార్డ్ నందు భీమునిపట్నం ఎంపిడిఓ పి. వెంకట రమణ, మండల విద్యాశాఖాధికారి బాలామణి ఆధ్వర్యంలో టీచర్ల కు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ట్రైనీస్ పి.మురళీమోహన్, కె. శ్రీనివాసరావు లు వారికి శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పి.ఓ,ఎపిఓ లు 166మందికి 156మంది పాల్గొన్నారనీ ఎంపిడిఓ తెలిపారు.

## పేకాట శిబిరంపై దాడి

గొలుగొండ : గొలుగొండ ఎస్సై ధనుంజనాయుడు ఆధ్వర్యంలో మండలంలోని ఏటిగైరంపేట గ్రామంలో పేకాట శిబిరంపై దాడి చేశారు. నలుగురు వ్యక్తులను అదుపులో తీసుకొని వారి వద్ద నుంచి రూ.1855 నగదును స్వాదీనం చేసుకున్నామన్నారు.

# వెన్నలపాలెం ప్రజలకు రుణపడి ఉంటా

**- ప్రజలకు అవసరమువస్తే నేనే మీఇంటికి వస్తా - గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తా**

**- వెన్నలపాలెం సర్పంచ్ ఇంజినేర్ అప్పారావు**

పరవాడ : పరవాడ మండలము వెన్నల పాలెం నూతన సర్పంచ్ గా తమప్రత్యర్ధి మాజీ మంత్రివర్యులు బండారు సత్య నారాయణమూర్తి సతీమణి బండారు మాదవీలతపై సుమారు 580ఒట్లు మెజార్టితో గెలిపొంది వెన్నలపాలెం గ్రామాన్ని వెన్నల అప్పారావు అడ్డాగా మార్చుకున్న సంగతు అందరికీ తెలిసిందే. సోమవారము వెన్నల పాలెం గ్రామసర్పంచ్ వెన్నల అప్పా రావు (ఇంజినేర్) పెళ్ళిరోజు సందర్భంగా విజయభాను ప్రతినిదితో ముచ్చటించారు. ఈసందర్భంగా అయన మాట్లడుతూ నాపై నమ్మకంతో నాకు ఒటువేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ బుణపడి ఉంటాను అని తెలిపారు. గ్రామ ప్రజలుకు ఏప్పుడూ ఏకష్టమొచ్చిన మాఇంటికీ రావల్సిన అవసరము లేదు అని ..కష్టము అని తెలిసిన వెంటనే నీనే మీ ఇంటికి వస్తాను అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని కుల, మత, వర్గ,లింగ విచిక్షీత లేకుండా రాజకీయాలుకు అతీతింగా అందరికీ అందే విధంగా కృషి చేస్తాను అని అన్నారు. వెన్నల పాలెం గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తాను అని అన్నారు. నాపై నమ్మకముతో సర్పంచ్ గా గెలిపించిన వెన్నలపాలెం పంచా యితీ ప్రజలు




అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. సుమారు 580ఒట్లు మెజార్టితో గెలిపొందిన వెన్నలఅప్పారావు (ఇంజినేర్ )ను ఇటీవలే వైసిపి ఉత్తరాంధ్ర ఇంజార్జి, ఎంపి విజయసాయిరెడ్డి స్వయంగా హార్ధిక భాకాంక్షలు తెలియజేశారు.

# నేడు మూడు గంటల వరకే నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ

**- ఉపసంహరణ ప్రక్రియ ను పరిశీలన చేసిన జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు.**

**- పోటీ చేసే అభ్యర్ధులకు ప్రత్యేక సూచనలు ఇచ్చిన సబ్ కలెక్టర్ మౌర్య**




**పోటీ చేసే అభ్యర్ధులకు సూచనలు ఇస్తున్న సబ్ కలెక్టర్ మౌర్య**



**నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ను పరిశీలన చేస్తున్న జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు**

నర్సీపట్నం : మున్సిపల్ ఎన్నికల లో ఓటర్లు నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని, జిల్లా అదనపు ఎన్నికల అధికారి మరియు సబ్ కలెక్టర్ ఎన్ మౌర్య పేర్కొన్నారు. మంగళవారం నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ పార్టీలు ,మరియు ఎన్నికలలో పోటీ లో నిలబడే అభ్యర్ధులతో సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రాజ కీయ నాయకులు, ప్రజల సహకారంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ఓటర్లు నిర్భయంగా ఓటు వేయడం ద్వారా ఓటింగ్ శాతాన్ని పెంచాలన్నారు. 3 వ తేదీ మధ్యాహ్నం 3గం ల వరకూ నామినేషన్ ల ఉపసంహరణ ఉంటుందన్నారు. అదే రోజున అభ్యర్ధులకు గుర్తులు కేటాయించడం, తుది జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఏమైనా బలవంత పెట్టడం లాంటి ఇబ్బందులకు ఎవరైనా గురి చేస్తున్నట్లు ఉంటే ఫిర్యాదు చేయవచ్చునని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం సంబంధిత వ్యక్తుల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో....అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అధారిటీ మరియు మున్సిపల్ కమిషనర్ ఎన్ కనకారావు, పట్టణ సి ఐ స్వామి నాయుడు హాజరయ్యారు.

# టీడీపీ అభ్యర్ధులకు బీ ఫారంలు అందజేత



అనకాపల్లి : అనకాపల్లి పరిధిలోని ఐదు జీవీఎంసీ వార్డుల నుండి పోటీ చేస్తున్న అభ్యర్డులకు మంగళవారం బీఫారంలు పంపిణీ జరిగింది. నూకాంబిక అమ్మవారి ఆలయంలో వీటీని పార్టీనాయకులు అందజేసారు. 80 నుండి బొడ్డేడ వరలక్ష్మి, భర్త జోగినాయుడు , 81 నుండి మళ్ల కృష్ణ కుమారి భర్త మళ్ల సురేంద్ర, 82 నుండి పోలారపు మహాలక్ష్మమ్మ, 83 నుండి శంఖర్ల పద్మలత 84 నుండి మాదంశెట్టి చినతల్లి డిఫారంలు అందుకున్నారు. టీడీపీ అనకాపల్లి పార్లమెంట్ నియోజవర్గం అద్యక్ష్యులు బుద్ధ నాగజగదీష్, కార్యదర్శి బత్తుల తాతయ్యబాబు, పీలా గోవింద్ సత్యనారాయణ, పట్టణ టీడీపీ అద్యక్షుడు డాక్టర్ నారాయణరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, ఆద్వర్యంలో వీటిని అందజేసారు. ఈసందర్భంగా నూకాంబిక అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడీపీ నాయకుల, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# హెల్త్ సెక్రటరీ కరోనా తో మృతి



నర్సీపట్నం : మున్సిపాలిటీ లోని మంత్రి అనురాధ బి.సి.కాలనీ1లో నర్సీపట్నం హెల్త్ సెక్రటరీగా పని చేయుచున్నారు.... గత వారం రోజులుగా కరోనా లక్షణాలతో వైజాగ్ హాస్పిటల్లో జాయిన్ అయి వైద్య సేవలు పొందుతున్నారు..శివానీ స్పెషాలిటీ హాస్పిటల్ లో బుధవారం ఉదయం 4గంటలకు మ్రుతి చెందారని తెలిసి ఇక్కడ సిబ్బంది నిర్ఘాంతపోయారు.

# ఘనంగా నల్లగొండమ్మ తల్లి వార్షికోత్సవం



**నల్లగొండమ్మతల్లిని దర్శించుకుంటున్న దృశ్యం**

కొయ్యూరు : కొయ్యూరు మండలంలోని నడింపాలెం పంచాయతీ నల్లగొండ గ్రామంలో వెలిసిన శ్రీనల్లగొండమ్మ తల్లి ఆలయ ప్రధమ వార్షికోత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని ప్రత్యేక అలంకరణ చేశారు. వేకువజాము నుండే అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. భక్తుల సందడితో ఆలయ ప్రాంగణం పండగ వాతావరణాన్ని సంతరించుకుంది.

ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు అప్పలకొండ, దుచ్చారి చిన్నబ్బాయి, సద్దా దేముడు, వేణు, ధర్మరాజు, పెద్దబ్బాయి, మహిళలు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం - మందపాటి సునీత



అనకాపల్లి : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రతీ ఒక్కరు బలపరచాలని, 82 వ వార్డు వైసీపీ పార్టీ అభ్యర్ధిగా పోటీ చేస్తున్న మందపాటి సునీత విజ్ఞప్తి చేసారు. మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారాన్ని విజయరామరాజుపేటలో నిర్వహించారు. ఈసందర్భంగా గడప గడపకు వెళ్లి ఓట్లు అభ్యర్ధించారు. కరపత్రాలను పంఫిణీ చేశారు. అనంతరం జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొని, ప్రసంగించారు. పేదల కోసం పనిచేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని రానున్న జీవీఎంసీఎన్నికలలో వైసీపీకి ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సహకరించాలని విజ్ఞప్తి చేసారు. తెలుగుదేశం పార్టీ కల్లబొల్లి కబుర్లు నమ్మవద్దన్నారు. నిత్యం అందుబాటులో ఉండి, సేవ చేసుకునే అవకాసం ఇవ్వాలని ఆమె కోరారు. వైసీపీ పట్టణ అద్యక్షులు మందపాటి జానకిరామరాజు, పలకా రాము, ఆడారి శ్రీను, పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమనులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 80 వార్డు కార్పోరేటర్ అభ్యర్ధి నీలిమాని గెలిపించండి

## వీలీన గ్రామాల్లో రత్నాకర్ ప్రచారం



అనకాపల్లి : ఇచ్చిన హామీలన్నా నెరవేర్చిన ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందని, వైసీపీ యువ నాయకులు దాడి రత్నాకర్ అన్నారు. మంగళవారం జీవీఎంసీ విలీన గ్రామాలైన రాజుపాలెం, వల్లూరు గ్రామాలలో దాడి రత్నాకర్ పర్యటించారు. రానున్న జీవీఎంసీ ఎన్నికలలో భాగంగా వైస్సార్సీపీ అభ్యర్థిని కొణతాల నీలిమ భాస్కర్ ల విజయాన్ని కాంక్షిస్తూ గడప గడపకు పర్యటించారు. వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు యువకులు పెద్ద ఎత్తున హాజరయ్యి పర్యటనను విజయవంతం చేశారు. అడుగడుగునా నీరజనాలు నినాదాలతో రాజుపాలెం, వల్లూరు గ్రామాలు పండగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ గత ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన జగనన్న ప్రభుత్వానికే రాబోయే జీవీఎంసీ ఎన్నికలలో కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో వైస్సార్సీపీ అభ్యర్ధిని నీలిమని గెలిపించి మన ప్రాంత అభివృద్ధికి మనమే పాటుపడాలని తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని అందరు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి నీలిమ భాస్కర్ ని గెలిపిస్తే ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని. ఇప్పటికే ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు గత సంవత్సర కాలంగా ఎన్నో సమాజ సేవాకార్యక్రమాలు మీ గ్రామాలకి చెయ్యటం మీకు తెలుసనీ ఏ పదవి లేకున్నా మీకష్టాలను పంచుకుంటున్న నీలిమ భాస్కర్ రేపు రాబోయే ఎన్నికలలో కార్పొరేటర్ గా గెలిచి మీకెన్నో సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో... వైస్సార్సీపీ నాయకులు కొణతాల శ్రీనివాసరావు, కె.ఎమ్. నాయుడు, కాండ్రేగుల శ్రీరామ్,కర్రి రమేష్, కర్రి మోదినాయుడు,నగిరెడ్డి రాంబాబు,ఎర్ర సింహాద్రి, గుర్రం సత్యారావు, గొల్లవిల్లి వాసు, గొల్లవిల్లి త్రినాధ్, గొల్లవిల్లి రాజు, గొల్లవిల్లి చిరంజీవి,చెల్లుబోయిన అప్పలనాయుడు, శిమ్మ గోపి, శిమ్మ శ్రీను, ఎర్ర నాగరాజు, ఎర్ర అప్పారావు, శిమ్మ మాణిక్యం, బత్తిన గణేష్, సబ్బవరం శంకర్, కోరుబిల్లి ఆరుద్ర,కర్రి అప్పాజీ,విల్లూరి శేఖర్, విల్లూరి సంతోష్, కొణతాల చందు, పెంటకోట సునీల్ మరియు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా ప్రజలు యావన్మందికి నేను అనగా కె.వి.కె. శివకుమార్, S/o. సత్యనారాయణ, 22-64-13, వసంతరావు వీధి, రీడింగ్ రూమ్ దగ్గర, విశాఖపట్నం వాస్తవ్యుడను తెలియజేయునది ఏమనగా విశాఖపట్నం, రీడింగ్ రూమ్, శ్రీ సీతారామకోవిల దగ్గర, వసంతరావు వీధిలో డోర్ నెం. 22 -69 -12, S.No. 62 రులో గల 133. 76 చ. గ. ఆస్థి లోగల R.C.C. బిల్డింగ్ విశాఖపట్నం, S.R.O. నందు రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెం. 2856/1999 తేదీ 23 -07 -1999 రుగా నా అమ్మగారైన కెళ్ళ సత్యమని, W/o. లేటు కెళ్ళ సత్యనారాయణ గారికి దఖలు పడిన ఆస్తికి సంబంధిత పైన తెలిపిన ఒరిజినల్ క్రయధస్తావేజు లను నీలం రంగు హ్యాండ్ బ్యాగులో లాయర్ గారి ఆఫీసు ద్వారకానగర్ దగ్గరకు మా ఇంటి దగ్గర నుండి తీసుకుని వెళ్తుండగా Centre Point Hotel దరి మార్గమధ్యంలో పడిపోయినది. సదరు బ్యాగులో పై తెలిపిన ఒరిజినల్ డాక్యుమెంట్ తో పాటు పెస్లిప్స్ ఫారం 16 మరియు Rs.3000/- నగదు కూడా కలదు. కావున ఎవ్వరికైనా క్రయ దస్తావేజు నెం.2856/1999 రు గల ఒరిజినల్ దస్తావేజు దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు. సదరు దస్తావేజు అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.

K.V.K. Siva Kumar
S/o. Late Satyanarayana
Vasantharao Street
Near Reading Room
Visakhapatnam.
Cell No. 77993 54174

**In the Hon'ble Court of the IInd Addl. Junior Civil Judge at Visakhapatnam.**

**EP 7/2020 OS 655/2018**

**Between :-**
**P.Nirmala Devi ... DHr**
**And**
**K.Nagamani ... JDr**

**NOTICE**

**JDR**
**Kandregula Nagamani W/o.late Narasinga Rao**
**Kota Narava(V) Peda Narava (P)**
**Pendurthi (M) Visakhapatnam Dt.**

పై నెంబరు అమలు కేసు or 21 rule 52 of cpc ప్రకారం దాఖలు చేయగా సదరు అమలు నందు మీకు ఎన్నిసార్లు నోటీసులు కోర్టు ద్వారా మరియు పోస్టు ద్వారా జారీ చేసిననూ మీకు చేరని కారణంగా యీ పేపరు ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం **తే.10-03-2021** దీని వాయిదా అయి వున్నది. కావున **తే.10-03-2021దీన ఉ.10.30ని॥లకు** పై కోర్టులో స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో సదరు కేసును మీ పరోక్షమందు తీర్మానించడమగును.

(By Court Order)

Sri. L.Madusudan Rao
P.S.R.Patrudu
Advocates
Visakhapatnam.
Cell No: 9885511469

Visakhapatnam
Dt.26/02/2021

## తూర్పు-పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు

# 1039 మంది ఉపాధ్యాయులు ఓటును నమోదు చేసుకున్నారు

### రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.మల్లిబాబు



పెద్దాపురం : తూర్పు-పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పెద్దాపురం డివిజన్ లో 12 మండలాలకు 1039 మంది ఉపాధ్యాయులు ఓటును నమోదు చేసుకున్నారని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.మల్లిబాబు తెలిపారు. మంగళవారం ఆర్డీఓ ఛాంబర్ లో విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల14 వ తేదీన నిర్వహించబడుతున్న ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పనులు శర వేగంతో జిల్లా కలెక్టర్ అదేశాలు మేరకు జరుగుతున్నాయని తెలిపారు. డివిజన్ లో 1039 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించు కుంటారని తెలిపారు. పోలింగ్ కేంద్రం మండలానికి ఒకటి చొ పున్న 12 పోలింగ్ కేంద్రాలు యెర్పాటు చేసినట్లు తెలిపారు. 11 కేంద్రాలను ఎంపిడిఓ ఆఫీస్ లోను, రంగంపేట మాత్రం తాసిల్ధార్ ఆఫీస్ నందు ఏర్పాటు చేశామని తెలిపారు.1039 మంది ఓటర్లలో 709 మంది పురుషులు, 330 మంది స్త్రీలు ఉన్నారని తెలిపారు. తుని లో అత్యధిక ఓటర్లు 241 మంది కలిగి ఉండగా, రంగంపేటలో అత్యల్పంగా ఓటర్లు 21 మంది వున్నారని పేర్కొన్నారు. ఉపాధ్యా యులు, భారత రాజ్యాంగం అనుమంతిచిన భాషలో అంకెలు ఉపయోగించి ఓటు వెయ్యలని తెలిపారు. అదే విధంగా వైలెట్ స్కెచ్ పెన్ తో మాత్రమే అంకెలు వేయాలని తెలిపారు. ఈ నెల 14 న ఉదయం 8 గంటల నుండి మధ్యా నం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని చెప్పారు. మార్చి17న కాకినాడ జేఎన్టీయూ లో కౌటింగ్ పక్రియ జరుగు తుందని అన్నారు.డివిజనలోని ఎన్నికలకు సంభందించి 25 బ్యాలెట్ బాక్స్లు, సిద్ధం చేశామని, 3 రూట్లు, మూడు జోన్లు, గా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముగ్గురు రూట్ అధికారులు, 3 సెక్టార్ అధికారులు, 3 బస్సులు అదేవిధంగా 3 ప్లేయింగ్ స్క్వాడ్ టీమ్స్, ఉంటాయని చెప్పారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో పోలింగ్ పక్రియ జరుగుతుందని అన్నారు. ఓటు కలిగిన ప్రతి ఉపాధ్యాయులు ఓటుహక్కు వినియోగించుకోవాలని ఆర్డీఓ కోరారు.

# 38వ వార్డులో గడప గడపకు తెలుగుదేశం కార్యక్రమం



విశాఖపట్నం : 38 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోడి నరసింహాచారి, అభ్యర్థి గోడి విజయ లక్ష్మీ గడప గడపకు తెలుగుదేశం కార్యక్రమంలో టౌన్ హాల్ రోడ్డు,పప్పుల వీధి,ఛినమ్మ వారి వీధి, సొక్జార్ గల్లీ పర్యటిస్థూ సమస్యలు తెలుసుకుని పారిస్క రిస్థ అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు మజ్జి త్రినాధ్, తెలుగుదేశం పార్టీ బిసి సెల్ నాయ కులు పక్కి కొండ బాబ, తెలుగుదేశం నాయకులు ముధపాక వరాలు, కుప్పిలి మణి భూషణ్, రామొజు చిన్న బాబు గారు,ముధపాక రవి, పెద్ద పూడి బ్రహ్మాజీ, ఈర్ని ప్రకాష్, వెంకటప్పరావు, శ్రీరాములు, జామి శ్రీను అలాగే మహిళా నాయకులు, మహిళా కార్యకర్తలు అత్యధికంగా పాల్గొన్నారు.

# కోడిపందాల స్థావరంపై పోలీసులు దాడి



అచ్యుతాపురం : కోడిపందాల స్థావరంపై పోలీసులు ఆకస్మికంగా దాడిచేసి 3 కోడిపుంజులను, 12 మందిని అదుపులోకి తీసుకొని రూ. 23, 500 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ జి లక్ష్మణరావు తెలిపారు. మంగళవారం మండలంలో నడింపల్లి గ్రామ సమీపంలో కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి కోడిపందాల స్థావరంపై దాడిచేసి కోడి పందాలు నిర్వహిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు బంగార్రాజు తదితరులు ఉన్నారు.

## జీవీఎంసీ మూడో వార్డు కార్పొరేటర్

# మైలపల్లి భారతమ్మ ఇంటింటి ప్రచారం



భీమునిపట్నం : జీవీఎంసీ మూడో వార్డు వైసిపి కార్పొరేటర్ అభ్యర్థిని మైలపల్లి భారతి షణ్ముఖ రావు ఇంటింటి ప్రచారం నిర్వహించి ముఖ్యమంత్రి వై స్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాలు మరియు సంక్షేమ పథకాలు,. అదే విధంగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు. తను కార్పొ రేటర్గా గెలిచినట్లయితే నవ నిర్మాణాలతో భీమిలిని అభివృద్ధి పథం లోనికి తీసుకువెళ్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లిపిల్లి అప్పెమ్మ, రమణమ్మ, బర్రి రామలక్ష్మి మరియు కార్యకర్తలు, మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

# ఆహార భద్రతా పథకం పై

## రైతులతో ముఖాముఖి




గొలుగొండ : గొలుగొండ మండలం కొత్తమల్లంపేట గ్రామంలో జాతీయ ఆహార భద్రతా పథకం సంబంధించి వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గుంటూరు నుండి వచ్చిన టీమ్ రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ మోహన్‌రావు మాట్లాడుతూ వ్యవసాయశాఖ ద్వారా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతు ముందుకు రైతుకు కావల్సిన విత్తనాలు, ఎరువులు, ఇతర సేవలు అందుబాటులోకి తెచ్చిందన్నారు. మండల వ్యవసాయాధికారి మధుసూధనరావు మాట్లాడుతూ గ్రూపు సభ్యులకు తర్పలిన్, ఆయిల్ ఇంజిన్లు, స్ప్రేయర్లు 50 శాతం సబ్సిడిపై ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం గుంటూరు నుంచి వచ్చిన డిడిఏ సుధాకర్‌రాజు మాట్లాడుతూ వ్యవసాయ కూలీని దృష్టిలో ఉంచుకొని వరి వ్యవసాయంలో వెదజల్లే పద్ధతి, డ్రమ్ సీడర్ పద్ధతి, గొర్రు వెనకాల నాటే పద్ధతి లేదా సీడ్ డ్రిల్లతో వేసే పద్ధతి పాటించి తక్కువ ఖర్చుతో 3 నుంచి 4 బస్తాల అధిక దిగుబడి సాధించడం జరుగుతుందన్నారు. ఒక చదరపు మీటర్ విస్తీర్ణంలో 44 వరకూ కుదుల్లు ఉంటేనే దిగుబడి ఎక్కువ వస్తుందని, ఇప్పుడు 20 నుండి 30 కుదుల్లు వరకే పెడుతున్నారని తెలిపారు. కొత్తమల్లంపేట సర్పంచ్ రాజబాబు మాట్లాడుతూ ఎక్కువ మంది రైతులు పథకాల ద్వారా లబ్దిపొందే విధంగా పథకాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తమల్లంపేట, అమ్మపేట సర్పంచ్‌లు, నర్సీపట్నం ఆత్మ బిటిఎం లక్ష్మీకిశోర్, గొలుగొండ ఎఇఒలు రాజారావు, సురేష్‌కృష్ణ, కొత్తమల్లంపేట విహెచ్ఏ శివగంగాధర్, చోద్యం విఏఏ కుమారి, జయలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనతోనే గిరిజనాభివృద్ధి

### అరకులోయ శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ





అనంతగిరి : మండలం భీంపోలు పంచాయితీలో ఇటీవలే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భీంపోలు పంచాయితీ వైసీపీ రెబల్ గా పోటీ చేసిన జన్నిబిమలమ్మ గెలుపొందిన శుభసందర్భంగా భీంపోలు పంచాయితీ వైసీపీ శ్రేణులు, వార్డు సభ్యులతో అరకు ఎమ్మెల్యేను చెట్టి పాల్గుణను మర్యాద పూర్వకంగా కలిశారు. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ నూతన సర్పంచ్ జన్ని బిమలమ్మను అభినందించారు. ఈ సందర్భంగా....

ఎమ్మెల్యేచెట్టి పాల్గుణ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించా లన్నారు. రాబోయే జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా పనిచేయాలని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ కోరారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి వైసీపీ మండల అధ్యక్షులు శెట్టి ఆనంద్, భీంపోలు వైసీపీ నాయకుడు వీరమల్ల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 65వ వార్డులో జనసేన ప్రచారం



గాజువాక : భానోజి తోట బాపూజీ కాలనీ జనసేన ప్రచారం జోరందుకుంది. కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేన కార్పొరేట్ అభ్యర్థిని రెయ్యి రత్న బాపూజీ కాలనీ భానోజి తోట ఇంటింటికి కరపత్రాలు పంచుకొంటూ ప్రచారం నిర్వహించారు.

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కొలాహలం మొదలైంది. ఎడాది తరువాత ఎన్నికల నగారా మ్రోగడంతో పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో 65 వ వార్డులోని జనసేన , బిజేపి బలపరచిన ... సామాజికబాధ్యతో... సేవాభావంతో ఉద్భవించిన పవన్ కళ్యాణ్ జనం కోసం... జనంలోకి ... వచ్చిన జనసేన పార్టీని, వార్డు ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరుతూ కరపత్రాలను పంచారు. వార్డు పరిధిలోని బాపూజీ కాలనీ ప్రాంతాలలో పర్యటించి,వార్డ్ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో మౌళిక సదుపాయాలు, అభివృద్ధి సేవా కార్యక్రమాలు చేసే భాగ్యం కల్పించాలని... పవన్ కళ్యాణ్ ఆశయాలతో ముందుకు వెళ్తామని అభ్యర్థి రెయ్యి రత్న పేర్కొన్నారు. జన సేన పార్టీకి రాజకీయాలు కంటే సామాజిక బాధ్యత ,బడుగు బలహీనవర్గాల అభ్యు న్నతికి పనిచేస్తుందన్నారు. మార్చి10న జరగ బోవు జీవీఎంసీ ఎన్నికల్లో గ్లాస్ గుర్తుకు ఓటువేసి కార్పొ రేటర్ గా గెలిపించాలని అభ్యర్థి రెయ్యి రత్న ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఓట్లకు డబ్బులిచ్చే సంస్కృతి బీజేపీ, జనసేనకు లేదు...



కంచరపాలెం : జీవీఎంసీ కోట పై జనసేన జెండా ఎగిరెలా ముందుకు వెలుతున్నామని ఈక్రమంలో అన్ని అంశాలు పై ఏకాభిప్రాయం వచ్చిందని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశంకర్ అన్నారు. ఈ మేరకు ఉత్తర నియోజక వర్గం పరిధి మాధవధార కూడలి వద్ద నున్న జనసేన పార్టీ కార్యలయంలో మంగళవారం సాయంత్రం బీజేపీ, జనసేన సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమా వేశంలో ఎమ్మెల్సీ మాధవ్, ఉత్తర నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు, జనసేన ఉత్తర నియోజక వర్గం ఇంచార్జ్ పసుపులెట్టి ఉషాకిరణ్ బొడ్డేపల్లి పల్లి రఘు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ బీజేపీ జనసేన కూటమి పై ప్రజలు దృష్టి పెట్టారని అన్నారు. రెండు కుటుంబాల పాలనపై ప్రజలు విసిగి చెందారని రాష్ట్రంలో సంక్షేమం లేదని విమర్శించారు. అన్ని చోట్ల కూటమి బాగుందని అధికార పార్టీ వాళ్ళు చాలా చోట్ల భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. నగరాభివృద్ధిలో ప్రత్యేక దృష్టి పెట్టామని కార్పొ రేషన్ ఎన్నికల్లో 98 స్థానాలకు కలిసి పోటీ చేస్తున్నామని ఎన్నికల్లో తప్పకుండా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఓట్లకు డబ్బులిచ్చే సంస్కృతి బీజేపీ ,జనసేనకు లేదని ఓటుకి నోటు ఇస్తే ఆనాడు పవన్ కళ్యాణ్ గాజువాకలో గెలిచేవారని పెర్కొన్నారు .మార్నింగ్, మ్యాట్నీ షో లు ,మాల్స్ ఆపితే ఓటింగ్ శాతం పెరుగుతుందని ఈ ఎన్నికలో అందరూ ఓట్లు వేస్తే ప్రజాస్వామ్యం బ్రతికే అవకాశం ఉంటుందని వివరించారు.

## పలకా యశోధకు మద్దతుగా

# పలువురు వైసీపీలోకి చేరిక

### ప్రచారంలో యశోధకు విశేష స్పందన



అనకాపల్లి : జీవీఎంసీ 84 వ వార్డు వైసీపీ కార్పోరేటర్ అభ్యర్థి పలకా యశోధ రవిలకు మద్దతుగా చినరాజుపేటకు చెందిన తెలుగుదేశం, జనసేన పార్టీ నుంచి 50 మంది నాగులాపల్లి శ్రీను మిత్ర మండలి సభ్యులు పలకా రవి ఆద్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలోకి చేరారు. వీరికి ఎమ్మెల్యే అమర్‌నాధ్ పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు ఈసందర్భంగా అమర్‌నాధ్ మాట్లాడతూ గత ఎన్నికల ముందు సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజలకిచ్చిన హామీలన్నీ రెండెళ్లలో పూర్తి చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారాన్నారు. వచ్చే జీవీఎంసీ అనకాపల్లి జోన్ నుంచి పోటీ చేస్తున్న ఐదుగురు వైసీపీ కార్పోరేట్ అభ్యర్దులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనకాపల్లి పట్టణాన్ని అందాల పట్టనంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. అలాగే 84 వ వార్డు పరిధిలో గల వీలిన గ్రామాలైన కొప్పాక సిరసపల్లి సాలాపువానిపాలెంలో కార్పోరేటర్ అభ్యర్ది పలకా యశోధ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ యువజన విభాగ కార్యదర్సి పలకా రవి ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఓటు వేసి గెలిపిస్తే వీలీన గ్రామాల అభివృద్ధి చేస్తామని వారు తెలియజేసారు. ప్రధానంగా త్రాగునీరు, డ్రైనేజీ రోడ్డు సమస్యలను గెలిచిన వెంటనే స్దానిక ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాధ్ సహకారంతో వీలీన గ్రామాల సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేసారు. అడగడుగున పలకా రవి, యశోధలకు మహిళలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో 84 వవార్డు మహిళలు, కార్యకర్తలు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పౌరోహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా గుర్తించాలి





అన్నవరం : ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య ప్రధమ వార్షికోత్సవం బ్రహ్మ యజ్ఞం రాఘవేంద్ర రెసిడెన్సీ నందు వ్రత పురోహిత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పురహితమే తమ హితమని నిరంతరం సంకల్ప భావంతో జీవించేవాడే పురోహితుడు.మనసా వాచా కర్మణా ఫలాపేక్ష రహితంగా దైవప్రసాదంగా తన కులవృత్తిని పోషించి ఆచరించేవాడు పురోహితుడు. భగవంతునిచే నిర్దేశింపబడిన తొలి కులవృత్తి పౌరోహిత్యం. అటువంటి పురోహితులకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు కానీ, సబ్సిడీలు కానీ ,ఫింఛను కానీ, లేని ఏకైక కులవృత్తి పౌరోహిత్యం.ప్రస్తుత సమాజంలో పౌరోహిత్యానికి గుర్తింపు లేదని వైదిక సాంప్రదాయాలు పట్ల ,హిందూ ధర్మం పట్ల గౌరవాన్ని పెంపొందింపజేస్తున్న నేటి బ్రాహ్మణ పురోహితులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అర్ధాకలితో దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్న పురోహితులు జీవితాల్లో మార్పును తీసుకురావాలని పౌరోహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా ప్రభుత్వం గుర్తించాలని, పురోహితులకు ఇండ్ల స్థలములు, ఆరోగ్య భీమా, బ్రాహ్మణ కార్పొరేషన్ కు నిధులు కేటాయించి పేద పురోహిత బ్రాహ్మణులను ఆదుకునే విధంగా ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య పోరాడాలని తీర్మానించడం జరిగింది. వ్రత పురోహితులకు సంబంధించిన అంశములు విషయంలో ప్రభుత్వం ద్వారా సాధించుకోవలసిన విషయాలలో అన్ని రకాలుగా సహాయ సహకారములు అందజేస్తామని సమాఖ్య తీర్మానించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ బ్రాహ్మణులతో మా కుటుంబానికి సత్సంబంధాలు ఉన్నాయని. బ్రాహ్మణుల అభివృద్ధికి అవసరమైన విషయాలలో తాను ఎప్పుడు ఉపకారం చేయడానికి సిద్ధంగా ఉంటానని సభాముఖంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షులు, కార్యదర్సులు, 13 జిల్లాల ప్రతినిధులు, మరియు దేవస్థానం విశ్రాంత పురోహితులు పాలంకి పట్టాభి రామమూర్తి , ఆధ్యాత్మిక ప్రవచన కర్త మైలవరపు శ్రీనివాసరావు, వ్రత పురోహిత సంఘం గౌరవ సలహాదారు నాగాభట్ల కామేశ్వర శర్మ గౌరవ అధ్యక్షులు ముత్య సత్యనారాయణ శర్మ,అధ్యక్షులు నాగాభట్ల రవిశర్మ, పురోహిత సమాఖ్య అధ్యక్షులు యమిజాల నరసింహ మూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చామర్తి వెంకట రెడ్డి పంతులు తదితర సుమారు ఐదువందల మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సభకు విచ్చేసిన సభ్యులందరికీ సమాఖ్య తరపున గుర్తింపు పత్రాలు అందజేశారు.

# రాజకీయ నాయకులు ప్రభుత్వ భూములను దోచుకోవచ్చా : విజయసాయిరెడ్డి



పెందుర్తి : ధనవంతుల దగ్గర భూములను తీసుకుని పేదవాడికి ఇల్లు కట్టిస్తున్న ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని రాజ్యసభ సభ్యులు విజయ్ సాయి రెడ్డి అన్నారు మంగళవారం జీవీఎంసీ 96 వ వార్డు వైఎస్ఆర్సి పి అభ్యర్థి శరగడం చిన అప్పలనాయుడు కు మద్దతుగా నిర్వహించిన సమావేశంలో పాల్గొని విజయ్ సాయి రెడ్డి ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి ఫలాలను కూడా ఐదు కోట్ల మంది ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో పని చేస్తున్నారని అన్నారు అభివృద్ధి పనుల్లో భాగంగా విశాఖ మెట్రో రైలు, విశాఖపట్నం నుండి భోగాపురం విమానాశ్రయం వరకు ఆరు లైన్ల రహదారిని, పోలవరం నుండి విశాఖపట్నానికి మంచినీటి తరలింపు అలాగే పరిశ్రమలకు కావలసిన నీటిని అందించే దిశగా ప్రాజెక్టును చేపట్టారని అన్నారు అలాగే విశాఖపట్నాన్ని రాజధానిగా చేయాలనే విషయాన్ని గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ ఎన్నికలలో 98 వార్డులను గెలిపించుకోవడం ద్వారా సమర్దించాలి అంటూ సమావేశానికి హాజరైన ఒక ప్రాంత ప్రజలను ఉద్దేశించి అన్నారు, మీవాణిని జీవీఎంసీ లో వినిపించే వ్యక్తి అయినటువంటి శరగడం చిన అప్పలనాయుడుని గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే అదీప్ రాజు అడిగిన హామీలను తప్పకుండా నెరవేర్చే దిశగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు ధనవంతులు దగ్గరనుండి భూములను తీసుకుని పేదవాడికి ఇల్లు కట్టిస్తున్న ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని కొనియాడారు రాజకీయ నాయకులు ప్రభుత్వ భూములను దోచుకోవచ్చా అంటూ ప్రశ్నించారు పెందుర్తి ప్రాంతంలో అన్నదమ్ములు అయినటువంటి ప్రస్తుత 96 వ వార్డులో తెలుగుదేశం తరపున కార్పొరేటర్ గా పోటీ చేస్తున్న పిలా శ్రీనివాసరావు ఆయన సోదరుడు మాజీ ఎమ్మెల్యే అయినటువంటి పీలా గోవింద్ గత ప్రభుత్వ హయాంలో అనేక భూకబ్జాలకు పాల్ప డ్డారని వీళ్ళ ఇద్దరి కోసం చెప్పు కోవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పుకోకపోతే ఈ సమావేశం అసంపూర్తిగా మిగిలిపోతుంది అని ఈ రోజు రాత్రి నాకు నిద్ర కూడా పట్టదు అని చమత్కరించారు భీమిలి నియోజకవర్గం రామవరం అనే గ్రామంలో 900 కోట్ల రూపా యల విలువ చేసే 150 ఎకరాల స్థలాన్ని పీలా శ్రీను పీలా గోవింద్ ఆక్రమించారని ప్రభుత్వ భూమి అంటే అది మీ భూమి 50 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం వెనక్కు తీసుకుందని మిగతా 100 ఎకరాల స్థలానికి ఈ సోదరులు కోర్టులో స్టే వేశారని స్టే వెకెట్ అయిన తర్వాత ఈ భూమిని కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని అట్లా స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ భూమిని పేదలకు ఇళ్ల పట్టాలుగా పంపిణీ చేస్తుందని అన్నారు ధనవంతులు అన్నవాళ్లకి అన్నం తినేందుకు ఆకలి ఉండదని వీళ్ళ ఆకలి అంతా భూములను తినటం అని అన్నారు అలాగే ఈ మాజీ ఎమ్మెల్యే పెందుర్తి లో తన నివాసానికి దగ్గరలో గల 4500 గజాలు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి కాంపౌండ్ వాల్ కట్టాడని ఇటువంటి రాజకీయ నాయకులు ప్రభుత్వ పెద్దల అండ ఉన్న నాయకులు ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయవచ్చా అంటూ ప్రశ్నించారు తొమ్మిది సంవత్సరాల అనంతరం జీవీఎంసీ ఎన్నికలు వచ్చాయని ఈ ఎన్నికలలో సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలని అటువంటి సమర్ధుడైన మన శరగడం చిన అప్పలనాయుడు కి ఓటు వేసి గెలిపించాలని సమావేశానికి హాజరైన ఈ ప్రాంత ప్రజలను విజయసాయిరెడ్డి అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి కన్నబాబు అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణలో అందరూ సమిష్ట బాధ్యత వహించాలి

## - విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐ.పి.ఎస్.,



విజయనగరం : రోడ్డు ప్రమాదాలు నివారణ - ట్రాఫిక్ నియంత్రణ"లో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పరికరాల పంపిణీ కార్యక్రమం విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ బి.రాజ కుమారి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.రాజకుమారి మాట్లాడుతూా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ అన్నది పోలీసులు నిర్వహించే విధుల్లో ముఖ్యమైన అంశమని, పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణను బట్టి జిల్లాలో పోలీసుశాఖ పనితీరును ప్రజలు అంచనా వేస్తుంటారన్నారు. కావున, ట్రాఫిక్ పోలీసులు, శాంతి భద్రతల పోలీసులు అన్న తారతమ్యం లేకుండా ట్రాఫిక్ నియంత్రణకు ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతకంగా పని చేయా లన్నారు. ఎవరి పరిధిలో వారు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు విధులలో ట్రాఫిక్ విధులు చాలా ముఖ్యమని, చాలా బాధ్యతతో కూడుకున్నదని, ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బంది ప్రవర్తన వలన పోలీసు ప్రతిష్టను మరింత పెరుగుతుందన్నారు. ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బందికే ఎక్కువగా ప్రజలతో మమేకమయ్యే అవకాశం ఉంటుం దన్నారు. ట్రాఫిక్ సిబ్బంది తమ విధులు నిర్వహించేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారిపై అపరాధ రుసుం విధించేటప్పుడు వారితో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. ట్రాఫిక్ చలానాలను ఎందుకు విధించామన్న విషయాన్ని వాహనదారులకు తెలియపర్చడం వలన భవిష్యత్తులో అదే విధమైన అతిక్రమణ మరోసారి చేయకుండా ఉంటారన్నారు. ట్రాఫిక్ పోలీసుల ప్రజలలో మంచిగా, మానవతా దృక్పధంతో వ్యవహరించడం వలన ప్రజల్లో పోలీసుశాఖపై మంచి అభిప్రాయం ఏర్పడుతుందన్నారు. పోలీసు అధికారులు పోలీసు సిబ్బందిని ట్రాఫిక్ విధుల నిర్వహణకు పంపే ముందు ప్రజలతో, వాహనదారులతో వ్యవహరించే విధానం గురించి ఒకసారి వివరించా లన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడితే ముఖ్యమైన పనులపై వెళ్ళేవారు, ఆఫీసులు, కళాశాలలు, స్కూళ్ళుకు వెళ్ళేవారు సకాలంలో చేరుకోలేరన్నారు. కావున, ట్రాఫిక్ విధులను బాధ్యతాయుతంగా, టువంటి అంతరాయం లేకుండా నిర్వహిం చాలన్నారు. ప్రజలు కూడా ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించాలని, పోలీసులు చలానాలు విధించేది ప్రజల భద్రత గురించే అన్న విషయాన్ని అర్థం చేసుకోవాలన్నారు. పోలీసు అధికారులు కూడా స్వచ్ఛందంగా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యులను చేయాలన్నారు. అవగాహన కార్యక్రమాలను ప్రత్యేకంగా కళాశాల విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, నిబంధనలు అతిక్రమించిన వాహనదారుల కొరకు చేపట్టాలని, ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించేందుకు లఘు చిత్రాలను ప్రదర్శించి, వీడియోలను, వారిలో మార్పు తీసుకురావాలన్నారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రత గురించి స్వచ్ఛందంగా చర్యలు తీసుకొనే విధంగా బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. పోలీసుశాఖ విధించిన చలానాలో 50శాతంనగదు పోలీసుశాఖకు ఇవ్వాలని చాలా కాలంగా ప్రతిపాదనలు ఉన్నప్పటికీ ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు. ఈ విషయంలో రాష్ట్ర డిజిపి గౌతం సవాంగ్ చొరవ చూపడంతో జిల్లా పోలీసుశాఖకు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అవసరమైనవస్తువుల కొనుగోలుకు అవకాశం లభించిందన్నారు. దీనితో ప్రప్రధమంగా రూ.11లక్షల వ్యవంతో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఉపయోగపడే 13 రకాల వస్తువులు, పరికరాలను కొనుగోలు చేసామన్నారు. వీటిని ట్రాఫిక్ పోలీసు స్టేషనుతోపాటు, జాతీయ, రాష్ట్ర రహదారులతో అనుసంధానంగా ఉండే పోలీసు స్టేషన్లుకు త్వరలో అందజేయనున్నట్లుగా జిల్లా ఎస్పీ బి.రాజకుమారి తెలిపారు. ఒఎస్డీ ఎన్.సూర్యచంద్రరావు, అదనపు ఎస్పీ పి.సత్యన్నారాయణరావు, ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.మోహనరావు, విజయనగరం డిఎస్పీ పి.అనిల్ కుమార్, ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి ప్రసంగించారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన వాటర్ బారియర్స్, ప్లెక్సీ స్ప్రింగ్ పోస్టులు, రీచార్జబుల్ బ్యాటర్న్ లైట్లు, రిఫ్లెక్షన్ జాకెట్స్, రబ్బరు బేస్‌డ్ కోన్స్, మెసేజ్ బోర్డ్సు, సోలార్ లైట్లు, ప్లాస్టిక్ చైన్లు, కారు వీల్ లాక్స్, క్యూ మేనేజర్సు, రబ్బరు బేస్‌డ్ కారు స్టాపర్స్, కాషన్ టేప్స్, స్టడ్ మోడలం రిఫ్లెక్షన్ కేట్ ఐ లను జిల్లా ఎస్పీ బి.రాజకుమారి పరిశీలించి, వాటిని ట్రాఫిక్ పోలీసులకు అందజేశారు. ఈ కార్య క్రమంలో అదనపు ఎస్పీ పి.సత్యన్నారాయణరావు, ఓఎస్డి ఎన్.సూర్యచంద్రరావు, విజయనగరం డిఎస్పీపి.అనిల్‌కుమార్, ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.మోహనరావు, ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, స్పెషల్ బ్రాంచ్ సిఐలు ఎన్.శ్రీనివాస రావు, జి.రాంబాబు, రుద్రశేఖర్, ట్రాఫిక్ సిఐ వైవిసియం ఎర్రం నాయుడు, విజయనగరం 1వ పట్టణ సిఐ జె.మురళి, విజయనగరం 2వ పట్టణ సిఐ సిహెచ్.శ్రీనివాసరావు, భోగాపురం సిఐ శ్రీధర్, కొత్తవలస సిఐ జి.గోవిందరావు, ఆర్ఐలు పి.నాగేశ్వరరావు, చిరంజీవి, టివిఆర్‌కే కుమార్, పి.ఈశ్వరరావు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 2వ వార్డ్ జనసేన - బీజేపీ ఉమ్మడి కార్పొరేటర్ అభ్యర్థిని

## గనివాడ పార్వతి ప్రచారం



భీమునిపట్నం : జీవిఎం సి 2వ వార్డ్ జనసేన - బిజేపి ఉమ్మడి కార్పొరేటర్ అభ్యర్దిని గనివాడ పార్వతి జనసేన పార్టీ విశాఖ జిల్లా నాయకులు మున్సిపల్ ఎన్నికల సమన్వయకర్త బొడ్డేపల్లి రఘు మామిడిపాలెం ప్రజలతో వారి త్రాగు నీరు సమస్య కోసం మాట్లాడారు.

మీరు మా ప్రాంతానికి వాటర్ ట్యాంక్ నిర్మిస్తామని హామీ ఇమ్మని కోరారు. వెంటనే ఆ సమస్య పై స్పందించిన డాక్టర్ బొడ్డేపల్లి రఘు ఆ ప్రాంత ప్రజలకు రెండు రోజులలో బోర్ వేసి నీరుని అందిస్తామని చెప్పారు.

అనంతరం...

రాజ లింగం పేట బ్యాంక్ కాలనీ యాత కుమ్మరిపాలేం లలో పర్యటించారు.

# తల్లి విజయం కోసం - కుమార్తె ప్రచారం



అనకాపల్లి : తల్లివిజయాన్ని కాంక్షిస్తూ కుమార్తె ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ నుండి 84 వార్డు కార్పోరేటర్‌గా పోటీ చేస్తున్న మాదంశెట్టి చినతల్లి తరపున ఆమె కుమార్తె తీరంశెట్టి రేణుక, ప్రచార రంగంలో దూకారు. మంగళవారం రింగ్‌రోడ్‌లోని కొనతాల వారి వీధి, సరిసా వారి వార్డులలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. తెలుగుదేశంపార్టీ అబ్యర్థిగా పోటీ చేస్తున్న తన మాతృమూర్తి చినతల్లిని గెలి పించి ప్రజా సేవ చేసుకునే అవకాశం ఇవ్వాలని కోరారు. తెలుగుదేంపార్టీపార్టీ గెలిస్తే చేపట్టబోయే కార్యక్రమాలను తెలియజేసే కరపత్రాలను పంపిణీ చేసారు. నిత్యవసర ధరల నియంంత్రణ పారిశు ధ్యం మెరుగు తెలుగు దేశంపార్టీతోనే సాధ్యమన్నారు. వీధి దీపాలు, అణ్ణా క్యాంటిన్ లు రైతు బజారు ఏర్పాటు తగిన చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. మినరల్ వాటర్ ఇంటింటికి సరఫరా చేస్తామన్నారు. మహిళలకు బొట్టుపెట్టి ఓట్లు అభ్యర్దిం చారు. కోట్ని రామకృష్ణ కోట్ని రాం భాబు, సబ్బవరం సింహా చలం, డొంకా దుర్గ నాయుడు, యల్లపు గోవింద, దాడి చిరంజీవి, కిరణ్, సురేష్, లక్ష్మణ్, యల్లపు శ్రీను, భీశెట్టి హేమ, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల్లో

# టీడీపీ ఘన విజయం సాధిస్తోంది

### గొలుగొండ మాజీ జెడ్పీటీసీ చిటికెల వేణుగోపాల్



మాట్లాడుతున్న మాజీ జెడ్పీటీసీ చిటికెల వేణుగోపాల్

గొలుగొండ : త్వరలో జరగబోయే ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధిస్తుందని గొలుగొండ మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చిటికెల తారకవేణుగోపాల్ కోరారు. మంగళవారం ఏఎల్‌పురంలో టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు, ఓటు వేసిన ఓటర్లకు పార్టీ అండగా ఉంటుందన్నారు. వైసిపి పాలనలో ప్రజలు విసుగుచెందారని టిడిపికి మంచి రోజులు వస్తున్నాయన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రంలో కొన్ని పనికి రాని పథకాలు పెట్టి పెట్రోల్, డీజిల్, గ్యాస్, వంట నూనె తదితర నిత్యావసర సరుకులు ధరలు అమాంతంగా పెంచుతున్నారని ఆరోపించారు.

దీనికి వ్యతిరేకంగా ప్రజలు ఓట్లతో బుద్ధి చెప్పే రోజులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కోశాధికారి లగుడు ధనాజీ, నాయకులు పెట్ల నారాయణ మూర్తినాయుడు, చింతల నారాయణమూర్తి నాయుడు, బొడ్డు జమీలు, చిట్టిబాబు, గాడి అప్పలనాయుడు, లగుడు సన్ని బాబు, లగుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ పీఠం టీడీపీదే

## - మళ్ల సురేంద్ర



అనకాపల్లి : రానున్న జీవీఎంసీ ఎన్నికలలో మేయర్ పీఠం తెలుగుదేశంపార్టీ దక్కించు కుంటుందని తెలుగుదేశం పార్టీ నాయకులు మళ్ల సురేంద్రం అన్నారు. తన భార్య మళ్ల కృష్ణ కుమారి గెలుపుకోసం 81 వ వార్డులో దిబ్బవీధి తదితర ప్రాంతాలలో పర్యటించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు తెలుగుదేశంవైపు చూస్తు న్నారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వానికి ఇప్పటి వైసీపీ ప్రభుత్వానికి ఉన్న తేడాను గమనించి, తెలుగుదేశంపార్టీ ఓటేసేం దుకు సిద్దపడు తున్నారని చెప్పారు. తెలుగుదేశం పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. ఎక్కడికి వెళ్లిన ప్రజలు సాదరంఘా ఆహ్వానించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తామని హామి ఇస్తున్నారని చెప్పారు. ఈసందర్భంగా కరపత్రా లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పెతకంశెట్టి వెంకటరావు, బాల, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మిణుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కె.కె రాజు



అక్కయ్యపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలో గల నాయిబ్రాహ్మినుల సంఘం పెద్దలు సభ్యులు ఆత్మీయ సమావేశం బి.ఎస్.లేఔట్ లో గల శెట్టిబలిజ భవనంలో జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని ఈ జీవీఎంసీ ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ వైస్సార్ పార్టీని బలపరిచిన అభ్యర్థుల విజయానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో గల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులు,నాయి బ్రాహ్మణ సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.

## ప్రపంచ శ్రేణి విశ్వవిద్యాలయంగా గీతం

### ఇండియన్ బ్యాంకు అధికారులతో గీతం వీసీ

సాగర్‌నగర్ : ప్రపంచ శ్రేణి విశ్వవిద్యాలయంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని నిలపడానికి నిర్దేశిత లక్ష్యాలతో పనిచేస్తున్నామని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని మంగళవారం సందర్శించడానికి వచ్చిన ఇండియన్ బ్యాంకు ఫీల్డ్ జనరల్ మేనేజర్ ఎ.కుమార్ మహపాత్ర మరియు ఇతర అధికారుల బృందంతో ఆయన సమావేశమయ్యారు. గడిచిన 40 సంవత్సరాలలో గీతం కళాశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయంగా మారడంలో వ్యవస్థాపకుల కృషి ఎంతో ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విస్తరించిందని తెలిపారు. ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్, ఫార్మశీ, మేనేజ్‌మెంట్, నర్సింగ్, సైన్స్ కోర్సులతో పాటు వైద్య విద్యను అందిస్తున్నామన్నారు. దాదాపు 300 మంది విదేశీ విద్యార్థులు గీతంలో ఉన్నారని వెల్లడించారు. గీతం విశ్వవిద్యాలయం సమకాలీనా మార్పులతో మానవ వనరులకు శిక్షన ఇవ్వడానికి యువతలో నైపుణ్యాలు పెంచడానికి నిరంతర కృషి చేస్తోందని వివరించారు. గీతంకు ఇండియాన్ బ్యాంకుతో ఉన్న అనుబంధం ప్రత్యేకమైనదని తెలిపారు. ఇండియన్ బ్యాంకు ఫీల్డ్ జనరల్ మేనేజర్ ఎ.కుమార్ మహపాత్ర మాట్లాడుతూ గీతం విశ్వవిద్యాలయంలోని మౌలిక సదుపాయాలు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నాయని ప్రశంసించారు. జాతీయ స్థాయిలో ఇండియన్ బ్యాంకులో జరుగుతున్న మార్పులను వివరించారు. గీతంతో ఇండియన్ బ్యాంకు అనుబంధం మరింత స్నేహపూరితంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎ.కుమార్ మహపాత్రను వైస్ ఛాన్సలర్ సన్మానించారు.

# 6వ వార్డు లో ప్రియాంక ప్రభంజనం...

- అభివృద్ధి మంత్రం తో దూసుకుపోతున్న ప్రియాంక
- 6 వార్డు లో వైసీపీ విజయఢంకా మోగించడం ఖాయం
- స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు
- వార్డులో కానరాని టీడీపీ అధినాయకత్వం
- అయోమయంలో టీడీపీ క్యాడర్
- ఫ్యాన్ గాలికి చతికిలపడ్డ సైకిల్






మధురవాడ : ఎన్నికల వేళ దగ్గరపడుతుండడంతో' స్థానిక సమరం వేడెక్కుతుంది అధికార ప్రతిపక్ష పార్టీలు తమ విజయ అవకాశాలపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించు కుంటున్నారు. ఎలాగైనా జీవీఎంసీ పీఠాన్ని కైవసం చేసుకోవాలని ప్రధాన పార్టీలతో పాటు జనసేన కూడా స్థానిక సమరం మోగించింది. పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటుకున్న వైసిపి అదే స్పీడ్ తో జీవీఎంసీ పీఠాన్ని చేజిక్కించుకోవాలని రెట్టింపు ఉత్సాహంతో దూసుకెళ్తూ అందుకు కావాల్సిన మాస్టర్ ప్లాన్ ని ఇప్పటికే సిద్ధం చేసింది, జీవీఎంసీ పరిధిలోని అన్ని వార్డుల్లో విజయకేతనం ఎగరవేసే ఎగరవేసి తమ సత్త చాటేలా వాటిని సిద్ధం చేస్తుంది.

ఇక జీవీఎంసీ 6 వార్డు పరిధిలో వైసీపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న డాక్టర్ లక్ష్మీ ప్రియాంక దాటికి ఇతర పార్టీల అభ్యర్థులకు కంటి మీద కునుకు లేకుండా పోయింది. మంత్రి అవంతి రాజకీయ వారసురాలిగా రాజకీయాల్లో అడుగు పెట్టిన రోజు నుండి వైసిపి కేడర్లో జోష్ అందుకుంది. ఇతర పార్టీల అభ్యర్థుల కంటే రెట్టింపు ఉత్సాహంతో ఎవరు ఊహించని విధంగా ప్రజలలో కి దూసుకుపోతుంది, సైకిల్ స్పీడ్ కు బ్రేకులు వేస్తూ, గాజు గ్లాస్ కు చమటలు పట్టిస్తూ తనదైన స్టైల్ లో ప్రచారాన్ని ముమ్మరం చేసింది, వార్డ్ లోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు చేస్తూ అటు యువతను కూడా ఆకట్టుకొనే పనిలో పడ్డారు, జనసేనకు ప్రధాన ఆయుధంగా ఉన్న యువతను తనవైపు తిప్పుకోవడంలో ప్రియాంక సఫలీకృతమైందనే అనుకోవాలి అంతే కాకుండా అభివృద్ధి మంత్రంతో ప్రజల మనసును దోచుకుంటూ చేస్తున్న ప్రచారాల పై సర్వత్రా రాజకీయ ప్రశంసలు అందుకుంటుంది. రోజురోజుకీ వైసీపీలోకి పెరుగుతున్న వలసలతో పార్టీ బలపడి ప్రజలకు మరింత చేరువవుతుందని బహిరంగంగా చర్చించుకుంటున్నారు 6 వార్డు అభివృద్ధి జరగాలంటే ప్రియాంక ను గెలిపించాలి అన్నా నినాదం బలంగా ఓటర్లలో నాటుకుపోయింది. మహా విశాఖ లో అత్యధిక ఓటర్లు ఉన్న వార్డు కావడంతో ప్రియాంక గెలుపు తో పాటు మెజారిటీపై కూడా దృష్టి పెట్టినట్టు రాజకీయ గుసగుసలు వినబడుతున్నాయి, ఇప్పటికే అగ్రగామిగా ఉన్న 6 వ వార్డును జిల్లాలోనే మోడ్రన్ వార్డ్ గా తీర్చిదిద్దే లా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు.

ఏదేమైనా జీవీఎంసీ ఎన్నికల్లో 6 వార్డు నుంచి గెలిచి తండ్రి అడుగుజాడల్లో ప్రజాసేవకై అడుగులు వేయాలని ఆరాటపడుతున్న లక్ష్మీ ప్రియాంకకు వార్డులోని ప్రజలు నీరాజనాలు పడుతున్నారు.

# 48 వ వార్డులో కమల వికాసం

- కొండవాలు ప్రాంతాన్ని సమూలంగా అభివృద్ధి చేస్తా
- పదవుల కోసం కాదు.. ప్రజా సేవ కోసం పాటు పడతా
- 48 వ వార్డు లో దూసుకుపోతున్న బీజేపీ అభ్యర్థి గంకల కవిత అప్పారావు



కంచరపాలెం : గ్రేటర్ ఎన్నికల్లో భాగంగా 48 వ వార్డు లోని భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి గంకల కవితా అప్పారావు వార్డులోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటనలు చేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం 48 వ వార్డు లోని కొండవాలు ప్రాంతాలైన ఇందిరా నగర్, ఇందిరా నగర్ -3, నేషనల్ హైవే పక్కన ఉన్న కొండవాలు ప్రాంతాలన్నీ పర్యటిస్తూ ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఈ ర్యాలీ లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని గంకల కవితా అప్పారావుకు హారతులు పట్టి పూల వర్షంతో స్వాగతం పలుకుతూ తమ పూర్తి మద్దతును తెలియజేస్తున్నారు. ఈ ప్రచార యాత్ర లో పాల్గొన్న గంకల కవితా అప్పారావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో తమ కుటుంబ సభ్యులు స్థానిక లేనని గడచిన 15 సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో ఉన్న అన్ని గ్రామాల ప్రజలకు చేదోడువాదోడుగా ఉంటూ ప్రతి ఒక్క కుటుంబానికి ఏదో ఒక రూపంలో తమ సహాయ సహకారాలు అందిస్తున్నామని ఈ ప్రాంత వాసులు గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారం కాని స్థానిక సమస్యల పై పూర్తి అవగాహన ఉందని ప్రజల ఆశీర్వాదంతో జరగబోవు గ్రేటర్ ఎన్నికలలో పదో తేదీ నాడు తమ అమూల్యమైన ఓటు ముద్ర తో తమను ఆశీర్వదించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఏ పదవి లేకున్నా గత 15 సంవత్సరాల నుండి కొండవాలు ప్రాంత ప్రజలకు ఎన్నో సంక్షేమ. సేవా కార్యక్రమాలు అందజేశారని పదవుల కోసం కాకుండా ప్రజాసేవకే అంకితం అవుతానని గంకల కవిత అప్పారావు ప్రజలకు హామీ ఇచ్చారు.

ఈ ప్రచార కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ నాయకులు, జనసైనికులు, స్థానిక యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పారిశుధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేసిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం : జివిఎంసి మూడవ జోన్ పరిధిలో 19 వ వార్డులోని పెద్ద జాలారిపేట ప్రాంతంలో జివిఎంసి కమిషనర్ నాగలక్ష్మి .ఎస్, మంగళవారం ఉదయం పర్యటించి అక్కడ జివిఎంసి వివిధ విభాగాలు చేపడుతున్న పలు పనులను పరిశీలించారు. పెద్ద జాలారిపేట లోని పలు పనులను ఆమె స్వయంగా సందర్శించి అక్కడ ప్రజలతో సంభాసించారు. ముఖ్యంగా, పారిశుధ్యపు విభాగాలు చేపడుతున్న పనులు, మంచినీటి సరఫరా జరుగుతున్న తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సామాజిక సౌచాలయాలను (టోయ్ లెట్లను) స్వయంగా పరిశీలించి వాటిని అక్కడగల ప్రజలు తప్పని సరిగా

వినియోగించుకోనేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని, వాటిని నిరంతరం పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. కాలువలు పూడికతీత, రోడ్లను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడడం వంటివి శానిటరీ కార్యదర్శులు బాధ్యతలు తీసుకోవాలని మైక్రో పాకెట్ విధానాన్ని

అనుసరించి గృహాల నుండి చెత్త సేకరణను "తడి - పొడి" మరియు "ప్రమాదకర" చెత్తగా విడదీసి వాహనానికి అందించేటట్లు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కార్యదర్శులను ఆదేశించారు. పెద్ద జాలరిపేట బీచ్ ప్రాంతాన్ని నిత్యం పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని శానిటరీ ఇన్ స్పెక్టర్లను ఆదేశించారు. సముద్రంలోకి కలుస్తున్న కాలువ నీటిని ఎస్.టి.పి. వైపు మళ్ళించడానికి గల

అవకాశాలను గూర్చి ఇంజినీరింగు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, పర్యవేక్షక ఇంజినీరు వినయ్ కుమార్, జోనల్ కమిషనర్ 3 శ్రీనివాసరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ భాస్కర్ బాబు, స్మార్ట్ సిటీ కార్యనిర్వాహక ఇంజినీరు సుధాకర్, డిప్యూటీ ఇంజినీరు శ్రీనివాస్, నీరు, ఎలక్ట్రికల్ విభాగపు సహాయక ఇంజినీరులు విల్సన్, నాయుడు, శానిటరీ సూపర్వైజర్ జనార్ధన్, శానిటరీ ఇన్ స్పెక్టర్లు, మలేరియా ఇన్ స్పెక్టర్లు, వార్డు శానిటరీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# 46వవార్డులో ఎన్నికల ప్రచారం హోరు

### - ఫ్యాను జోరు - కటుమురి సతీష్



కంచరపాలెం : అభివృద్ధి బాటలో నడిపిస్తాను కష్టంలో చేదోడువాదోడుగా ఉంటాను మీ ఆదరాభిమానాలతో ఈ రోజు మీ ముందుకు వస్తూ ప్రజలకు సేవ చేయాలని దృఢ సంకల్పంతో మీ యొక్క ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి నా విజయాన్ని చేకూర్చాలని అభ్యర్థించారు.

మంగళవారం విశాఖ ఉత్తరనియోజకవర్గం 46 వార్డు శాంతి నగర్ -2 ఏరియాలో పర్యటించి ఫ్యాన్ గుర్తిపై ఓటు వేయాలని కోరారు. స్థానిక ప్రజలకు అభివాదం చేసుకుంటూ, వైసీపీ కి మద్దతు పలకాలని కోరారు. వార్డ్ పూర్తి స్థాయి అభివృద్ధి చేసి అందరికి అందుబాటులో వుంటూ, ఎప్పటిలాగానే అందరికి సహాయసహకారాలు వుంటాయని హామీ ఇచ్చారు. వార్డ్ లో ప్రజలు జై జగన్ జై కె.కె.రాజు జై సతీష్ నినాదాలు తో ఎక్కడికక్కడ మారుమ్రోగింది. 46,వార్డు కార్పొరేటర్ అభ్యర్థి కటుమురి సతీష్ కి ప్రజలు నుంచి వస్తున్న ఆపూర్వ స్పందన వార్డులో వైఎస్సారిపి గెలుపు నాంది ని ఆయన తెలిపారు సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులు తమ ఆనందం వ్యక్తం చేస్తూ హారతి ఇచ్చి స్వాగతం పలికారు.

వార్డు సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే సమస్యల పరిష్కారానికీ కృషి చేస్తాననీ భరోసా ఇచ్చిన కటుమురి సతీష్ ఈ కార్యక్రమంలో వార్డు ఎన్నికల పరిశీలకు కె.వి బాబా ,మాజీ కార్పొరేటర్ సేనాపతి అప్పారావు ,కె.చిన్నా, బి.గోవింద్ రాజు , దూది నర్సింగ్ రావు , ఎన్ కృష్ణ,ఎమ్ వి రమణ ,కె లావణ్య,ఎస్ సరోజిని, సుజాత , బాబుబావు, సితయ్యరెడ్డి ,కె ఈశ్వరరావు ,కె రామరావు ,ఎన్ ఈశ్వరరావు ,ఎస్ రామరావు , స్వామినాయడు , నారయణరెడ్డి ,అప్పలరెడ్డి ,రమణరెడ్డి , య్యలరెడ్డి,ఆశోక్ ,తారేకెష్ ,శేఖర్ ,సురేష్ ,నరేష్ , బాబురావు ,వరలక్ష్మి ,విజయలక్ష్మి,నాగరాజు ,జాని,రవి ,యడ్ల అప్పారావు ,రఘురామ్ , దూర్గభావని,కార్యకర్తలు అధికసంఖ్కలో మహీళలు తదితరులు పాల్గోన్నారు

## ఎస్ఈసీ ఆదేశాలపై తీర్పును రిజర్వ్‌లో ఉంచిన హైకోర్టు

అమరావతి: మున్సిపల్ ఎన్నికల్లో వలంటీర్లు జోక్యం చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) నిమ్మగడ్డ రమేష్‌కుమార్ జారీ చేసిన ఆదేశాలను సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ పూర్తయింది. తీర్పును హైకోర్టు ధర్మాసనం రిజర్వులో ఉంచింది. కాగా, వలంటీర్ల సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకోవాలన్న ఎస్ఈసీ ఆదేశాలు ఏకపక్షంగా, రాజ్యాంగ విరుద్ధంగా, పంచాయతీరాజ్ చట్ట నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నాయని.. అందుకు వాటిని రద్దు చేయాలని సవాలు చేస్తూ గ్రామ వలంటీర్, వార్డు వలంటీర్, గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. అజయ్‌జైన్ సోమవారం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com